206715

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినప్రతికి 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44—00	....	రు. 58—00
6 నెలలకు	22—00	....	29—00
3 నెలలకు	11—25	....	14—50
నెలకు	3—75	....	5—00

VISALAANDHRA Phone 5301　ఉదయం　★★ Regn No. H. 201

విశాలాంధ్ర

సంపుటి 19　సంచిక 232]　విజయవాడ　14—11—1969　శుక్రవారం [6 పేజీలు 12 పై.

ప్రధానికి మహా గుజరాత్ జనతా పరిషత్ మద్దతు

అహమ్మదాబాద్, నవంబరు 13

సిండికేట్ నాయకులకు వ్యతిరేకంగా [illegible] ప్రధానికి తమ పార్టీనుంచి [illegible] మహా గుజరాత్ జనతా పరిషత్ నాయకుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ నేడు ప్రకటించారు.

సిండికేట్ ముఠాకు చెంపపెట్టు

ప్రధానిపట్ల కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ పూర్తి విశ్వాసం

330 మంది సభ్యుల ఏకగ్రీవ తీర్మానం : సిండికేట్ చర్యకు తీవ్ర ఖండన

కాంగ్రెస్ పునరుజ్జీవనానికి కృషిచేస్తానని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 13

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిపట్ల పరిపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ 330 మంది సభ్యులు హాజరయిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ జనరల్‌బాడీ సమావేశం నేడుదయం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ కాంగ్రెస్ సభ్యుల సంఖ్య మొత్తం 427.

ఇందిరాగాంధీని కాంగ్రెస్ నుంచి బహిష్కరిస్తూ సిండికేట్ ముఠా చేసిన నిర్ణయం చెల్లనేరదని ఈ తీర్మానం స్పష్టంచేసింది. హోంమంత్రి శ్రీ చావన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ "ఇది లాంఛనమైన తీర్మానంకాదు. నిజమైన కాంగ్రెస్ ప్రతినిధులు పూర్తి బాధ్యతతో ఆమోదించనున్న తీర్మానం" అని స్పష్టం చేశారు. ఆహారమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ తీర్మానాన్ని బలపర్చారు.

కేంద్ర మంత్రులలో సిండికేట్‌కు సన్నిహితులైన శ్రీ పూనాచా మినహా అందరూ ఈ సమావేశానికి హాజరైనారు.

సమావేశానికి హాజరైన వారిలో శ్రీ అక్బర్ అలీ మీర్జా మాత్రం ఓటింగ్‌లో పాల్గొనలేదు.

పార్లమెంటరీ కాంగ్రెస్ సమావేశం పార్లమెంటు సెంట్రల్ హాలులో జరుగుతుండగా వేలాది ప్రజానీకం పార్లమెంటు భవనంవద్ద 'ఇందిరాగాంధి జిందాబాద్', 'సిండికేట్ ముర్దాబాద్' అంటూ నినాదాలిస్తూ బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

సమావేశానికి హాజరయిన సభ్యులుగాక, ఇంకా అనేకమంది సమావేశానికి హాజరు కాలేకపోతున్నందుకు విచారం వ్యక్తంచేస్తూ టెలిగ్రాములు పంపారని ప్రధాన మంత్రి సమావేశ ప్రారంభంలో తెలిపారు.

ఇందిరాగాంధి సెంట్రల్‌హాలులోకి రాగానే సభ్యులంతా లేచి సుదీర్ఘ హర్షధ్వానాలు చేస్తూ ఆమెకు స్వాగతం చెప్పారు.

సభ్యుల దీర్ఘ హర్షధ్వానాల మధ్య చావన్ ప్రతిపాదించిన తీర్మానంలో యిలా వుంది:

"నిజలింగప్ప, ఆయన అనుయాయులు ప్రధాన మంత్రి ఇందిరాగాంధిని కాంగ్రెస్ పార్టీనుంచి బహిష్కరించుతున్నట్లు చేసిన నిర్ణయం చెల్లదు. ఆ నిర్ణయం అక్రమం (హర్షధ్వానాలు) ఇందిరాగాంధి పార్టీ నాయకురాలుగా కొనసాగుతారు. ఆమెపట్ల పార్టీకి పరిపూర్ణ విశ్వాసం వుంది."

పార్టీ పునరుజ్జీవానికి కాయశక్తులా కృషి

సభ్యుల నుద్దేశించి ప్రధాని చేసిన ప్రసంగంలో యిలా అన్నారు:

"వ్యక్తులు, వ్యక్తుల ప్రతిష్ఠకు సంబంధించిన సమస్య కాదిది, ఏలక్ష్యాలకోసం అయితే కాంగ్రెసు నిలబడిందో, ఆ లక్ష్యాల సాధించటానికి పార్టీని శక్తివంతమయిన ఆయుధంగా తీర్చి దిద్దటానికి సంబంధించిన విషయం యిది. ఉన్నత లక్ష్యాలకోసం మనం సమైక్యతులం కావాలి. నా తుదిశ్వాస వరకు ఈ ఉన్నత లక్ష్యాల కోసం సర్వశక్తులా కృషిచేస్తానని సభ్యులకు హామీ యిస్తున్నాను."

ఈ మాటలు అన్నప్పుడు సభలో హర్షధ్వానాలు మార్మోగాయి

"కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సాధారణ సమావేశం ఇది" అన్న వాక్యంతో ప్రధాని తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

(ప్రధాని ప్రసంగ పాఠం 2 వ పేజీలో)

"మనం కూడా. ఒకానొక తీవ్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నాము. మిత్రులారా! సహచరులారా! తన సుదీర్ఘ చరిత్రలో కాంగ్రెస్ పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు నిన్న ఒక ప్రకటన వెలువడింది. ఆ మాట నిజం. అయితే కాంగ్రెసు అనేక సంక్షోభాలను

(మిగతా 2 వ పేజీలో)

సిండికేట్ సమాలోచనలు

న్యూఢిల్లీ, నవంబరు 13

శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంపట్ల విశ్వాసం ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేడు తీసుకొన్న నిర్ణయంనుంచి ఉత్పన్నమయే పరిస్థితిని చర్చించేందుకు శ్రీ నిజలింగప్ప ఆయన అనుయాయులు నేటి సాయంత్రం సమావేశమైనారు.

శ్రీ మురార్జీదేశాయ్ గృహంలో జరుగుతున్న ఈ సమావేశానికి 50 మందికి పైగా హాజరైనారు. వీరిలో నిజలింగప్ప, మురార్జీ, కామరాజ్, పాటిల్, అశోక్ మెహతా వున్నారు.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ జైసుక్‌లాల్ హాథీ కూడా ఈ సమావేశానికి వచ్చారు. ఆయన ఉదయం పార్లమెంటరీ పార్టీ సమావేశానికి కూడా హాజరైనారు.

శ్రీ హాథీ రాజీనామా

న్యూఢిల్లీ, నవంబరు 13

కేంద్ర కార్మికమంత్రి శ్రీ జైసుక్‌లాల్ హాథీ నేడు కేంద్ర మంత్రివర్గానికి రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది.

* * *

మద్రాసు, నవంబరు 13

ఆంధ్రప్రదేశ్‌ను మరొకసారి తుపాను సంభవించనున్నదన్న వార్తను ఇక్కడి నుంగంబాకంలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం నిరాకరించింది

"రేపు ఆంధ్రప్రదేశ్‌ను మరో తుపాను సంభవించే ప్రమాదం లేదు" అని తెలిపింది.

* * *



గప్పాత్లీ
నిన్న - నేడు!

—By Aggreement With Sankar's Weekly

16 వ తేదీన సిండికేట్ ముఠా నాయకుని ఎన్నిక

న్యూఢిల్లీ, నవంబరు 13

"నూతన నాయకుని ఎన్నుకునేందుకు" సిండికేట్ ముఠా అనుకూల కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల సమావేశం బహుశా 16 వ తేదీన జరుగనున్నది.

శ్రీ నిజలింగప్పతో చర్చల అనంతరం, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ ఎన్. డి. మిశ్రా నేటి మధ్యాహ్నం ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలిపారు.

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంపై విశ్వాసాన్ని పునరుద్ఘాటించేందుకు నేడు జరిగిన సమావేశం "చట్టవిరుద్ధమని" ఆయన అన్నారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. కి అత్యధికుల హాజరు

— శ్రీ బ్రహ్మానంద రెడ్డి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 13

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గతంలోకంటె అత్యంత ధైర్యంతోను, కృతనిశ్చయంతోను పార్లమెంటును ఎదుర్కొనగలరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తన విశ్వాసాన్ని వెల్లడించారు.

నవంబరు 22, 23 తేదీలలో ఢిల్లీలో జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశానికి రిక్విజిషన్‌పై సంతకాలు చేసినవారి కంటె ఎక్కువ సంఖ్యలో సభ్యులు హాజరుకాగలరన్న విశ్వాసాన్ని ఆయన వెల్లడించారు.

భవిష్యత్ కార్యక్రమాన్ని గూర్చి ఈ సమావేశం నిర్ణయిస్తుందని చెప్పారు.

ఢిల్లీ నుండి నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుండి ప్రధానిని తొలగించటాన్ని, కాంగ్రెస్ కార్యవర్గంలోని కొంతమంది చేసిన నిర్ణయంగా పేర్కొన్నారు. ఇది తొందరపాటుతనంతో కూడుకున్న చర్య అని తెలియజేశారు.

ఎ ఐ సి సి కాంగ్రెస్ ప్రతినిధుల మద్దతు, రాష్ట్రాలలోను, పార్లమెంటులోను మెజారిటీ మద్దతు పొందిన ప్రధానిపై వారు చర్య తీసుకుంటే ఎవ్వరైనా ఏమి చెప్పగలరని ఆయన అన్నారు.

పెత్తందారీ వైఖరియా, ప్రజాస్వామ్యమా

(మిగతా 2 వ పేజీలో)

పార్లమెంటు వద్ద ప్రదర్శనలు

న్యూఢిల్లీ, నవంబర్ 13

"ఇందిరాగాంధీ జిందాబాద్" అంటూ వేలాది మంది ప్రజలు పార్లమెంటు భవనముందు నేడు ప్రదర్శన చేశారు.

కాంగ్రెసు జెండాలను చేబూనిన ప్రదర్శకులు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ఒక గంటముందు పార్లమెంటరీ భవనంవద్దకు చేరుకున్నారు. ప్రదర్శనలో పాల్గొన్న వారిలో పారిశ్రామిక కార్మికులు, రైతులు, రిక్షా కార్మికులు వున్నారు. రిక్షా కార్మికులు తమ భార్యలు బిడ్డలతోపాటు ప్రదర్శనలో పాల్గొని ప్రధాన మంత్రికి తమ మద్దతును ప్రకటించారు.

ఇందిరాగాంధి జిందాబాద్ (ఇందిరా గాంధి దేశానికి నాయకురాలు). సిండికేటు భాగో, భాగో (సిండికేట్ వెళ్ళు, వెళ్ళు) అంటూ ప్రదర్శకులు నినాదాలు చేశారు.

అనేకమంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు, స్థానిక కాంగ్రెసు నాయకులు, మంత్రులు ప్రధానమంత్రిని కలుసుకుని శ్రీమతి గాంధీ పట్ల తమ విశ్వాసాన్ని ప్రకటించారు.

ప్రధాన మంత్రిని మొదట కలుసుకున్న వారిలో రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఒకరు. శ్రీ జగన్నాథ పహాడియా, ప్రేంచంద్ వర్మ, సురేందర్ లాల్, ఆర్. కె. సిన్హా, అర్జున్ అరోరా, శంకరానంద్, మిస్ మేరీనాయుడు, శ్రీమతి ఇలాపాల్ చౌదరి, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తదితరులు ప్రధానిని కలుసుకున్నవారిలో వున్నారు.

తారకేశ్వరి అల్లరి

న్యూఢిల్లీ, నవంబరు 13

ప్రధాన మంత్రికి మద్దతు తెలియచేసేందుకు గుమిగూడిన ప్రదర్శకులతో ఘర్షణపడిన సిండికేటు శిష్యురాలు శ్రీమతి తారకేశ్వరిసిన్హాను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. తరువాత విడిచిపెట్టారు.

శాంతికి భంగం వాటిల్లుతుందనే కారణంపై 107 సి. ఆర్. పి. సి. క్రింద శ్రీమతి సిన్హాను అరెస్టు చేశారు.

పార్లమెంటు భవనం వద్ద నుండి వెళ్ళిపోవలసిందిగా ప్రదర్శకులు, నిర్వాహకులు

[మిగతా 2 వ పేజీలో]

1970 సం॥ విశాలాంధ్ర
డైరీలు
అమ్మకమునకు సిద్ధంగా ఉన్నవి

టేబుల్ డైరీ	3-00
పాకెట్ డైరీ [పర్సుతో]	1-75
పాకెట్ డైరీ	1-25

• పాకేజి, పార్సెల్ ఛార్జీలు అదనం •
25% పైకం అడ్వాన్సుగా పంపిన ఆర్డరులే ముందుగా పంపబడును.
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు : : విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్‌బజార్ : : హైదరాబాద్

విజయవాడ : శ్రీరామా & రాజకుమారి; రాజమండ్రి : జయశ్రీ & కుమారి
హైద్రాబాద్ : సంగం(A. C.) & కమల్; సికింద్రాబాద్ : అలంకార్ మరియు అన్ని ముఖ్యకేంద్రములలో

మురార్జీ ప్రభృతుల తొలగింపుకై డిమాండ్

ప్రధాన మంత్రికి పార్లమెంటు సభ్యుల లేఖ

న్యూఢిల్లీ, నవంబర్ 12

పార్లమెంటరీ పార్టీ నాయకులుగాగా పార్లమెంటు సభ్యులు మురార్జీ దేశాయ్. యస్. కె. పాటిల్, యస్. యన్. మిశ్రా మరో 7 గురిని పార్టీ నుండి తొలగించవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులిద్దరు నేడు కోరారు.

శ్రీమతి ఇందిరాగాంధీకి, శ్రీ యం. వి. కృష్ణప్ప, శ్రీ రణధీర్‌సింగ్ చౌదరిలు ఒక లేఖ వ్రాస్తూ, ఈ 10 మంది సభ్యులు ప్రకటిత విధానాలను వ్యతిరేకిస్తూ పార్టీ నిబంధనావళిని ఉల్లంఘించారని పేర్కొన్నారు.

శ్రీమతి గాంధీకి రాసిన లేఖలో శ్రీ ఎన్. డి. మిశ్రా, శ్రీమతి తారకేశ్వరి సిన్హా, శ్రీ రామిరెడ్డి, శ్రీ మనూభాయి పటేల్, శ్రీ టి. వి. ఆనందన్, శ్రీ వి. డి. పాండే సురేష్ దేశాయ్‌లను పార్టీనుండి తొలగించవలసిందిగా వారు డిమాండ్ చేశారు.

ప్రధాన మంత్రికి విద్యార్థికాంగ్రెసు మద్దతు

కాంగ్రెసు పార్టీలోని అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి జరిపే పోరాటంలో శ్రీమతి గాంధీని బలపరచాలని అఖిలభారత విద్యార్థికాంగ్రెసు నిర్ణయించింది.

ప్రధాన మంత్రి నాయకత్వానగల అభ్యుదయకర శక్తులను విద్యార్థి కాంగ్రెస్ బలపరుస్తుందని నేటొక ప్రకటనలో విద్యార్థి కాంగ్రెసు నాయకుడు పేర్కొన్నారు.

బొంబాయిలో కాంగ్రెసు కమిటీ సమావేశానికై విజ్ఞప్తి

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి మద్దతు తెలియ చేసేందుకు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా 12 మందిసభ్యులు నేడు కోరారు.

బి. పి. సి. సి. సమావేశం జరపాలని కోరే రిక్విజిషన్‌పై మరికొంతమంది సంతకాలు కూడ సేకరించడం జరుగుతుందని అన్నారు.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీతో పాటు బి. పి. సి. సి. కూడ ప్రధానమంత్రిని అనుసరిస్తుందని తెలియచేసేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

మాస్కో, నవంబరు 13

సోవియట్ యూనియన్ నిన్న మానవ రహిత భూ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించింది. దీనిపేరు కాస్మాస్ 309.

ప్రధానికి మద్దతు

[1 వ పేజీ తరువాయి]

అధిగమించిన సంగతిని గుర్తుచేసుకుంటాను. ఈ సంక్షోభాన్ని గూడా మనం అధిగమించగలం."

"ఫలానా వ్యక్తికి ఏమి జరిగిందనేది ముఖ్యం కాదు కాని ఒక పార్టీకి, దేశానికి ఏమి జరుగుతున్నదనే విషయానికి చాలా ప్రాధాన్యత వుంది."

"ప్రజలకు సేవచేసే శక్తివంతమయిన సాధనంగా కాంగ్రెసును పునరుజ్జీవింప చేయటానికి నేను శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తాను."

చావన్ ప్రసంగం

ఇందిరాగాంధి ప్రారంభోపన్యాసం కాగానే చావన్ తీర్మానాన్ని ప్రతిపాదించుతూ, అవగాహనకు, ఐక్యతా సాధనకు చేసిన ప్రయత్నాలను నిజలింగప్ప మూర్ఖంగా తిరస్కరించారని తెలిపారు.

ఇందిరాగాంధి నాయకత్వానగల ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతును గుర్తించినట్లయితే సీనియర్ నాయకులు ఇటువంటి పనిచేసి వుండే వారుకాదని అన్నారు.

పార్టీ సభ్యులు ఐక్యంగా, దార్ఢ్యతతో వ్యవహరించాలని చావన్ కోరారు లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని ఏ పనయినా చేయాలని సలహా యిచ్చారు:

రానున్న మాసాలలో కాంగ్రెస్ అగ్ని పరీక్షను ఎదుర్కోవలసివుంటుందని హెచ్చరించారు.

ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ మాట్లాడుతూ, కాంగ్రెస్‌కు నిజమైన ప్రతినిధులు 'ఇక్కడ కూర్చున్న సభ్యులేనని' అన్నారు.

దేశ ప్రజల యథార్థ ప్రతినిధులుగా మనం ప్రధానిపట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాం అని చెప్పారు.

"వచ్చేవారం పార్లమెంటు సమావేశం ప్రారంభమైనప్పుడు కొన్ని చిక్కులు వుండవచ్చు. కాని మనం అంతా ఐక్యంగా మన వాగ్దానాలకు కట్టుబడివుండే పార్టీకి ప్రమాదంలేదు" అని స్పష్టంచేశారు.

ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కావలసివుండగా 15 నిముషాల ముందే దాదాపు 250 మంది సభ్యులు పార్లమెంటు హాలుకు చేరుకున్నారు

అక్కడికి చేరిన సభ్యులు పార్టీ వ్యవహారాల గురించి తమలో తాము తీవ్రంగా చర్చలు జరుపుకుంటున్నారు.

సిండికేట్ అనుకూలవర్గ సభ్యులు ఎవరూ అక్కడ కనుపించలేదు.

ప్రధాని పార్లమెంటు భవనంవద్దకు రాగానే వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్లు ఆమెచుట్టూ మూగి ఫోటోలు తీసుకున్నారు.

మొట్టమొదట యంగ్ టర్క్ నాయకులు కృష్ణకాంత్ పార్లమెంటు హాలుకు చేరుకున్నారు.

సిండికేట్ అనుకూలురుగా భావింపబడుతున్న మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ తిరుమలరావు, కార్మికమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్‌హాథీలు కూడా సమావేశానికి హాజరయ్యారు.

తిరుగుబాటు కాంగ్రెస్ ఎవరిది?

న్యూఢిల్లీ, నవంబరు 13

ఇందిరాగాంధీని కాంగ్రెస్ నుంచి బహిష్కరించుతున్నట్లు ప్రకటించిన సిండికేట్ వర్గాలే, యదార్థానికి తిరుగుబాటు కాంగ్రెస్ అవుతుందని న్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ ఈ రోజు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పారు.

పార్లమెంటరీ కాంగ్రెసుకు పూర్తి స్వతంత్రం వున్నదని, ఒకసారి పార్లమెంటరీ పార్టీ నాయకునిగా ఎన్నికయిన వ్యక్తి, అయిదేండ్లు ఆ పదవిలో వుంటారని, ఆ వ్యక్తిని తొలగించగలిగేది పార్లమెంటరీ పార్టీ మాత్రమేనని శ్రీ గోవిందమీనన్ అన్నారు.

పార్లమెంటు రద్దు చేయబడుతుందంటూ వెలువడుతున్న పుకార్లు గురించి ఆహార మంత్రి జగ్జీవన్‌రామ్ ప్రస్తావించుతూ ప్రభుత్వ సుస్థిరత విషయంలో ఏ విధమయిన భయం అక్కరలేదని హామీయిచ్చారు.

తిరిగి 16 వ తేదీన పార్టీ సమావేశం జరపాలని నిర్ణయించుతూ సమావేశాన్ని తిరిగి వాయిదా వేశారు.

పరిశీలకుల గ్యాలరీలో శ్రీ ఆనందనంబియార్

న్యూఢిల్లీ, నవంబరు 13

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఏర్పాటు చేసిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ జనరల్ బాడీ సమావేశానికి హాజరవటానికి వచ్చిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులతో బాటు, సమావేశాన్ని తిలకించడానికి అనేకమంది కాంగ్రెసుకు చెందని పార్లమెంటు సభ్యులు కూడా హాజరయ్యారు. వీరిలో మార్క్సిస్టు పార్టీకి చెందిన శ్రీ కె. అనందనంబియారు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ తెన్నేటి విశ్వనాథం వున్నారు.

సమావేశానికి హాజరవ వచ్చునని ఒకరు శ్రీ తెన్నేటిని ఆహ్వానించారు.

శ్రీ అనందనంబియారును కోరగా తాను పూరకే చూడటానికి మాత్రమే వచ్చానని సమాధానమిచ్చారు.

ఢిల్లీలో ప్రదర్శనలు

న్యూఢిల్లీ, నవంబరు 12

ప్రధానిని కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించిన వార్త తెలియగానే శ్రీమతి ఇందిరాగాంధీని బలపరుస్తూ ఆమె నివాసం గృహం ఎదుట నేడు బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిగాయి.

చాలామంది యువకులు ప్రజలు ట్రక్కులలోనూ, జీపులలోనూ తిరుగుతూ రాజధానీ నగరంలోని వీధుల్లో నిజలింగప్ప వ్యతిరేక నినాదాలు చేశారు.

ప్రధాని ఇందిరాగాంధీని కూలద్రోయడానికి స్వతంత్ర, జనసంఘ్‌లతో సిండికేట్ కుట్ర

84 సంవత్సరాల అనంతరం నేడు కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది. సిండికేట్ పేరుతో మితవాద అభివృద్ధి నిరోధకుల ముఠా ఇందిరాగాంధీని ప్రధాని పదవినుండి కూల్చివేసి కేంద్రంలో స్వతంత్రపార్టీ, జనసంఘాలతో కలిసిన మితవాద మిశ్రమ ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి జరిపిన కుట్ర ఫలితంగా ఈ చీలిక సంభవించింది.

శ్రీమతి ఇందిరా గాంధీని కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వంనుండి, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వంనుండి తొలగించుతున్నామనీ, మరో పార్టీ నాయకుని ఎన్నుకోవాలనీ శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన సమావేశమైన 11 మంది కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల తీర్మానంతో ఈ కుట్ర పరాకాష్టకు చేరింది.

బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశంలో బ్యాంకులను జాతీయం చేయాలన్న తీర్మానాన్ని అత్యధిక సంఖ్యాకులు ఆమోదించడంతో కాంగ్రెసులో ఈ మితవాద ముఠా తొలి అపజయం పొందింది.

రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ సంజీవరెడ్డిని గెలిపించడానికి ఈ అండతో కేంద్రంలో మితవాద మిశ్రమ ప్రభుత్వం స్థాపించడానికి ప్రయత్నించి రెండవ అపజయం పొందింది.

శ్రీ వి. వి. గిరి ఎన్నికతో వారి ఆశలు అడియాసలు అయినాయి.

అప్పటి నుండి తిరిగి సిండికేట్ ముఠా ప్రధాని పై తిరిగి కుట్రలు సాగించింది. కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప పదవీ కాలం పొడిగించడానికి వీలు లేకుండా ఎ. ఐ. సి. సి. రిక్విజిషన్ సమావేశం జరపాలని ప్రధానివర్గం నిశ్చయించడంతో సిండికేటుకు గంగవెర్రులెత్తాయి.

రిక్విజిషన్ సమావేశం జరిగితే తమకు మెజారిటీలేదని తేలిపోతుంది. అందుచేత రిక్విజిషన్ సమావేశం ముందుగానే దెబ్బకొట్టాలని ఈ ముఠా నిర్ణయించుకుంది. కాంగ్రెస్ కార్యవర్గంనుండి [illegible] శ్రీసుబ్రహ్మణ్యాన్ని ఫక్రుద్దీన్ అహమ్మద్‌ను, ఉమాశంకర్ దీక్షిత్‌ను శ్రీ నిజలింగప్ప తొలగించారు. ఇందిరాగాంధివర్గం సంఖ్యాబలాన్ని తగ్గించడానికి ఈ విధంగా చేశారు.

సిండికేట్ ముఠా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల సమావేశాన్ని ఇందిరాగాంధి వర్గం బహిష్కరించింది. నవంబరు 22, 23 తేదీలలో ఢిల్లీలో ఎ. ఐ. సి. సి. సమావేశానికి పిలుపు యిచ్చింది. నిజలింగప్ప ముఠా డిసెంబరులో గుజరాత్‌లో ఎ. ఐ. సి. సి. సమావేశం జరుపుతామని ప్రకటించింది.

తమకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలోను. ఎ. ఐ. సి. సి.లోను మెజారిటీలేదని తెలిసి కూడా సిండికేట్ ముఠా ఈ చర్యకు ఎందుకు తలపడింది? దీనికిచాలా లోతైన కుట్ర ఉంది.

స్వతంత్ర, జనసంఘ్‌లతో మిలాఖత్

శీతాకాలం పార్లమెంటు సమావేశం ప్రారంభమైనప్పుడు ఇందిరాగాంధీ ప్రభుత్వంపై అభిశంసనతీర్మానాన్ని జనసంఘ్, స్వతంత్రపార్టీలు ప్రతిపాదిస్తే తాము పూర్తిగా సహకరిస్తామని సిండికేటు ముఠా ఒడంబడింది.

రాష్ట్రపతి ఎన్నికలసమయంలో ఈరెండు మితవాద పక్షాలతో ఏర్పడిన అవగాహనను సిండికేట్ పునరుద్ధరించుకొంది. పోటాపోటీగా జరిగిన ఈ ఎన్నికలో ఈమూడు పక్షాలూ కలిసి సంజీవరెడ్డిని గెల్పించడానికి ప్రధాని ఇందిరాగాంధీ, వామపక్ష ప్రజాతంత్రశక్తులు బలపరచిన శ్రీ గిరిని ఓడించడానికి ప్రయత్నించిన విషయం విదితమే.

రాబట్ సమావేశంపై తీర్మానం

పార్లమెంటు సమావేశంలో ఇందిరా గాంధీపై అభిశంసన తీర్మానానికి నాందిగానే నిజలింగప్ప ముఠా కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ చరిత్రలోనే ఎన్నడూలేని విధంగా రాబట్ సమావేశంలో భారత ప్రభుత్వం పాల్గొన్నందుకు బాహాటంగా అభిశంసించుతూ తీర్మానం చేశారు. నిజానికిది జనసంఘ్. స్వతంత్రపార్టీలు చేసిన తీర్మానాల సారాంశంతప్ప వేరుకాదు.

అంటే, పార్లమెంటు నవంబరు 17 న సమావేశం కాగానే స్వతంత్ర. జనసంఘ్. సిండికేటు ముఠాలుమూడు కలిసి ఈ తీర్మానాన్ని బలపరుస్తాయన్నమాట.

సిండికేట్ ముఠాకు చెందిన పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులకు అప్పుడే ఈ మేరకు ఆదేశాలు యివ్వబడినాయి.

జనసంఘ నాయకుడు బలరాజ్ మధోక్ ఇతర మితవాద పక్షాల పార్లమెంటు సభ్యులు మురార్జీ దేశాయిని, ఇతర సిండికేట్ సభ్యులను కలుసుకొని యిప్పుడే ఈ విషయమై గూఢుపుఠాణి జరిపారు. జనసంఘ్ పార్లమెంటు పక్ష నాయకుడు శ్రీ వాజ్‌పాయ్ కూడా సిండికేట్‌తో సన్నిహిత సంబంధాలు కొనసాగించుతున్నారు.

పార్లమెంటులో ముఖాముఖి సంఘర్షణ

ఈవిధంగా సిండికేట్ ముఠా పార్లమెంటులో ఇందిరాగాంధీ వర్గంతో ముఖాముఖి సంఘర్షణకు అన్ని సన్నాహాలు చేస్తోంది.

రాబట్ సమావేశంలో పాల్గొన్నందుకు ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని అభిశంసించుతూ తీర్మానించిన సిండికేట్ ముఠా గుజరాత్ జరిగిన మతకల్లోలాల తీర్మానంలో జనసంఘ్, ఆర్.ఎస్.ఎస్‌ల దాష్టీకం గురించి గుజరాత్ ప్రభుత్వ వైఫల్యం గురించి పల్లెత్తుమాట అనకపోవడం గమనించవలసిన విషయం.

దానిని బట్టే జనసంఘ్‌తో సిండికేట్ ముఠాకుగల సన్నిహితత్వం అర్థంఅవుతుంది.

బ్యాంకుల జాతీయకరణకు జనసంఘ్ స్వతంత్ర పార్టీల ప్రాతికూల్యం గురించి సిండికేట్ ముఠా తీర్మానంలో ఏమీ చెప్పకపోవడం యాదృచ్ఛికం కాదు.

రాజకీయ విధానాలపై పోరాటం

అందుకే బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశం మొదలు ఇందిరాగాంధిపై సిండికేట్ ముఠా చర్యవరకు జరిగినసంఘటనలన్నీ కాంగ్రెస్‌లో మితవాద, అభివృద్ధి నిరోధక ముఠాకు - ఇందిరాగాంధి నాయకత్వానగల అభివృద్ధికర వాదులకు మధ్య రాజకీయ విధానాలపై జరుగుతున్న సంఘర్షణకు ప్రతీకలే

రాజకీయ విధానంపై జరుగుతున్న ఈ ఘర్షణలో శ్రీమతి ఇందిరాగాంధి అవలంబించిన వైఖరిని కాంగ్రెస్‌లోని అత్యధికసంఖ్యాకులు. బలపరుస్తున్నారు. ప్రజా సామాన్యం కూడా ఆమెను బలపరుస్తున్నారు.

అందుచేతనే ఇందిరాగాంధి వర్గం, సిండికేట్ ముఠా క్రమశిక్షణ చర్యలను త్రోసిరాజని ఆత్మవిశ్వాసంతో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోను, అటుపైన పార్లమెంటులోను సంఘర్షణకు సమాయత్తమౌతోంది.

రాబోయే కొలది రోజులలోను పోరాటం చరమస్థాయి నందుకొంటుంది

పార్లమెంటరీ పార్టీలో ప్రధాని ప్రసంగ పాఠం

న్యూఢిల్లీ, నవంబరు 13

తాను సుదీర్ఘ ప్రసంగం చేయదలచ లేదని చెబుతూ, కొంది రోజుల క్రితం కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులకు, ఎ. ఐ. సి. సి. సభ్యులకు, తదితరులకు వ్రాసిన లేఖలో తన వైఖరిని వివరించానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడుపార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పారు.

ప్రధాని ప్రసంగం ఇలా వుంది.

ఆ విషయాలను ఇక్కడ పునశ్చరణ చేయదలచలేను. నాపై తీసుకోదలచిన చర్య గురించి కూడా నేనేమీ చెప్పదలచుకోలేను. ఈ విషయంలో నా సహనమును. దేశ వ్యాపితంగాగల అనేకమంది ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

శ్రీ నిజలింగప్ప ముఠా చర్యను ప్రస్తావిస్తూ, అది వింతగా కనిపించినప్పటికీ, దానిని గురించి నే నేర్పుతూ బాధపడలేను ఇప్పుడూ బాధపడటంలేదు ఏ వ్యక్తికి ఏమి జరుగుతున్నదన్నది తీవ్ర పరిణామాలు గల విషయం కాదు.

అయితే కాంగ్రెస్‌పార్టీకి, భారత దేశానికి ఏమి జరుగుతున్నది అనేది అత్యంత ప్రాముఖ్యత గల అంశం ఆ విషయంలో నేను పట్టించుకోకుండా వుండజాలను.

కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయుడానికి, స్వాతంత్ర్యం సాధనకొరకు మూడు తరాలకు చెందిన తనకుటుంబ సభ్యుల సేవలను పేర్కొంటూ మా తాత (మోతీలాల్ నెహ్రూ) మా తండ్రి (జవహర్‌లాల్ నెహ్రూ), మా తల్లి (కమలానెహ్రూ), నా భర్త (ఫిరోజ్‌గాంధీ) దేశం కొరకు ప్రాణార్పణంచేశారని చెప్పెను. తనుకూడా తన స్వీయజీవితంలో దేశానికి సేవ చేస్తున్నానని, అవసరమైతే తనకుటుంబ సభ్యులవలెనే తన జీవితాన్ని త్యాగంచేస్తానని చెప్పారు.

భావోద్వేగంతో కొట్టుకు పోవాలని నేను కోరుకోవడం లేదు. అయితే గతాన్ని మొత్తంగా విస్మరించలేను. స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన నా కుటుంబ సభ్యుల పేర్లను లెక్కవేస్తే తక్షణం 44 పేర్లు నా స్మృతి పథంలో మెదిలాయి. మా తల్లిగారి కుటుంబం, తండ్రి గారి కుటుంబం, నా భర్తగారి కుటుంబ సభ్యులంతా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. మాఇల్లే కాంగ్రెస్ కార్యాలయమైంది. ఒక ఇల్లు (నెహ్రూ కుటుంబానికి చెందిన స్వరాజ్ భవన్) కాంగ్రెస్ కార్యాలయమైతే, మరో ఇల్లు (ఆనందభవన్) కాంగ్రెస్ గురించి, దేశ భవిష్యత్ గురించి అనేక గొప్ప నిర్ణయాలు గైకొన్న కేంద్రమైంది.

ఉద్వేగ స్వరంతో మాట్లాడుతూ, ఇప్పుడు అకస్మాత్తుగా, నేను కాంగ్రెసుకు ద్రోహం చేస్తున్నానని లేదా ఈ మహాసంస్థ ప్రయోజనాలకు వ్యతిరేకమైన దేదైనా చేయాలని నేను కోరుకుంటున్నానని ఎవరైనా చెప్పినట్లయితే అది అన్యాయం" అని ప్రధాని చెప్పారు

కాంగ్రెస్‌లో సంక్షోభానికి మూలాన్ని ప్రస్తావిస్తూ, మౌలికంగా ఇది వ్యక్తులమధ్య ఘర్షణ కాదన్నారు మనమంతా సోషలిస్టు విధానాలకు, ఇతర రాజకీయ కార్యక్రమాలకు నిలబడ్డాం. వివాదం అంతకన్నా లోతైనది కాబట్టి వాటిని గురించి నేను ఇప్పుడు నొక్కి చెప్పదలచలేదు. కాంగ్రెసు సోషలిస్టు విధానాలు ఎ. ఐ. సి. సి. సమావేశాలలో కూడా బహిరంగంగా బలపరచబడినవే.

అసలు సమస్య ఏమిటంటే, కాంగ్రెసులో ప్రజాస్వామ్యాన్ని, చర్చను అణిచివేసే ధోరణి గత కొలది సంవత్సరాలుగా విజృంభించుతున్నది.

కాంగ్రెసులో వుండి కొంతమంది కాంగ్రెసు సభ్యులపై కొన్ని చర్యలు తీసుకున్నటువంటివారు, పార్టీని ఎదుర్కొంటున్న సమస్యలపై బహిరంగంగా చర్చ జరగాలని లక్ష్యపెట్టలేదు

ఇది జరగలేదు సరికదా, నన్ను నియంత అని. కమ్యూనిస్టు అని నిందించిన వారు సైతం చర్చను ఆహ్వానించ లేదు.

దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలపై బహిరంగ చర్చ జరగాలన్న డిమాండ్‌ను ప్రక్కకు నెట్టి వేశారు.

ఎ. ఐ. సి. సి. సభ్యులకు. పి. సి. సి. లకు, దేశంలోని ప్రజా బాహుళ్యానికి ఈ డిమాండ్‌చేసే హక్కువున్నది. పార్టీని. దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో వాటిని పరిగణనలోనికి తీసుకోవాలి. బహిరంగ చర్చవున్నప్పుడే ప్రజాస్వామ్యం నిజంగా పని చేయగలుగుతుంది. చర్చ జరగడానికి ఇష్టపడని వారు మాత్రమే నియంతలుగా పిలవబడతారు.

ప్రతి విషయంపై చర్చ జరగాలని కోరే ఏ వ్యక్తి అయినా ఎన్నడైనా నియంతగా పిలవబడ్డారా? అని ఉద్వేగ స్వరంతో ప్రధాని ప్రశ్నించారు. బహిరంగ చర్చ జరగాలని కాంగ్రెస్ పార్టీలోనూ, నేను ప్రభుత్వంలోను ప్రయత్నిస్తున్నాము. దేశం మొత్తాన్ని ఇందులో భాగం చేయాలని మేము కోరుతున్నాం. అప్పుడుమాత్రమే ఆర్థిక పునరుజ్జీవం సాధ్యం. ప్రజలు బలంగా వున్నప్పుడే ప్రజాస్వామ్యం రక్షింపబడుతుంది కొద్ది మంది వ్యక్తులచే ప్రజాస్వామ్యం రక్షింపబడజాలదు.

తమ హక్కులను కాపాడుకొనేందుకు అసంఖ్యాక ప్రజా బాహుళ్యం దీక్షవహించి, కృతనిశ్చయులైనప్పుడే ప్రజాస్వామ్యం రక్షించబడుతుందని శ్రీమతి గాంధీ ఉద్ఘాటించారు.

కాబట్టి ఇది వ్యక్తిగత విషయాలకో, వ్యక్తులకో సంబంధించిన సమస్యకాదు. ప్రజలను సమీకృతం గావించి వారికి సేవచేసే సమర్థవంతమైన సాధనంగా కాంగ్రెసును పునరుజ్జీవింప చేయుటమే ప్రధాన సమస్య. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి నేను పునరంకితమౌతున్నానని మీకు హామీ ఇస్తున్నాను (పెద్దపెట్టున హర్షధ్వానాలు).

ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యం కొరకు భారత ప్రజలు సమీకృతులు కావాలి అని ప్రధాని అనగానే సభ్యులు సుదీర్ఘంగా హర్షధ్వనాలు చేశారు.

మిగతా సభ్యులు ప్రసంగించిన తరువాత ప్రధాని తిరిగి మాట్లాడుతూ తనపట్ల విశ్వాసాన్ని ప్రకటించినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

"మీ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ మద్దతు ప్రకటించటం అన్నది ఒకవ్యక్తి కొరకు కాదని, ఒకసంస్థకు, విధానాలకు అని పూర్తిగా విశ్వసిస్తున్నాను. ఈ విధానాలను, కార్యక్రమాలను నెరవేర్చడానికి మన మందరం ఐక్యంగా నిలబడాలి. ఈ మార్గదర్శకత్వాన్ని అనుసరించడానికి ప్రతి ఒక్కరం దీక్ష పూనడమేగాక మన మార్గాలను, పద్ధతులను మెరుగు పరచుకొనేందుకు కూడ కృషి చేయాలి."

సమావేశం ముగిసి ఆమె వెళ్ళిపోయే సమయంలో సభ్యులంతా ప్రధాని చుట్టూ చేరి "ఇందిరాగాంధీ జిందాబాద్" అని పార్లమెంటు సెంట్రల్ హాలు మార్మోగేలా నినాదాలిచ్చారు.

శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఆయనముఠా తీసుకున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య వల్ల కాంగ్రెసుకు ఏర్పడ్డ తీవ్ర పరిస్థితిని. తాము ఎదుర్కొంటున్నామని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ తెలియజేశారు.

మన కాంగ్రెసు ఒక ప్రజాస్వామ్య సంస్థ అని మనం చెప్పుతున్నప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు తీసుకున్న చర్య ప్రజాస్వామ్య పంథాలోనే వుందా అని ఎవరైనా అడగవచ్చునని, ప్రధాని కాంగ్రెసు పార్లమెంటుసభ్యుల విశ్వాసం కోల్పోయారని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నప్పుడు యింక ప్రజాస్వామ్యం ఎక్కడుంది అని ప్రశ్నించారు. కాంగ్రెసు టిక్కెట్లమీద ప్రజలచేత ఎన్నుకోబడిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు దీనిని నిర్ణయించవలసి వుంటుందన్నారు.

ఒక నాయకుని పట్ల విశ్వాసం వున్నదీ లేనిదీ నిర్ణయించే హక్కు కాంగ్రెసు అధ్యక్షునికి. మరి కొంతమంది ఆయన అనుయాయులకు వుందా? అని శ్రీ అహమ్మద్‌ను పత్రికా విలేకర్లు ప్రశ్నించగా ప్రస్తుతం ఈ సమావేశంలో వున్న కాంగ్రెసు సభ్యులంతా తమకు ఎవరి పట్ల విశ్వాసం వున్నదీ నిర్ణయించాలని సమాధాన మిచ్చారు

దేశ ప్రజల వాంఛల్ని ప్రతిబింబించలేనప్పుడు అది కాంగ్రెసు ఎలా అవుతుంది? ప్రజల వాంఛల్ని కొంతమంది వ్యక్తులు మాత్రమే ప్రతిబింబించ చేయాలా? దేశ ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలా అని శ్రీ అహమ్మద్ ప్రశ్నించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు, ఆయన ముఠా తీసుకున్న నిర్ణయం తప్పు విరుద్ధమైనది. రాజ్యాంగ విరుద్ధమైనది అనడంలో సందేహం లేదన్నారు.

ఈ రోజు ఇంతమంది కాంగ్రెసు సభ్యులు పెద్ద సంఖ్యలో ఇక్కడ సమావేశమౌతున్నారంటే, వారికి ప్రధానమంత్రిపట్ల వ్యక్తిగత అభిమానం వుండికాదు. ప్రధాని, దేశప్రజల వాంఛలకు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు అని శ్రీ ఫక్రుద్దీన్ అన్నారు.

పార్టీలో తుపాన్ చెలరేగిందన్న వార్తను శ్రీ అహమ్మద్ ఖండిస్తూ. ఇది టీ కప్పులో తుపాన్ మాత్రమే అన్నారు.

మనశక్తి, మన ఆశలతో, కృత నిశ్చయంతో శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం క్రింద మనదేశాన్ని పురోగమింప జేయగలం అన్న విశ్వాసం వుందన్నారు.

శ్రీ గోవిందమీనన్

కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ మాట్లాడుతూ, చట్టసంబంధమైన అంశాలను దృష్టికి తీసుకోకుండా సిండికేట్ ముఠా ఈ విధంగా నిర్ణయం చేయటం దురదృష్టం. ప్రధాని మీద వారు ప్రయోగించదలచుకున్న బాంబు పేలేదికాదని అన్నారు.

పార్లమెంటులో కాంగ్రెసు ఒక స్వతంత్ర సంస్థగా పనిచేయడం ప్రారంభించినప్పటి నుంచి. ఆ సంస్థ తన స్వంత నిబంధనావళి ఏర్పాటుచేసుకున్నదని, దీనిని కాంగ్రెసు గుర్తించిందని అన్నారు. పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ తన నాయకుడిని ఎన్నుకొన్నదన్నారు.

మనం కాంగ్రెసునిబంధనలను పాటించినా పాటించకపోయినాసరే, మనమంతాపార్టీ సభ్యులం. కాంగ్రెసు టిక్కెట్లపై ఎన్నికైనవారం అన్నారు. కాంగ్రెసు రూపొందించి. అమలు పరుస్తున్న పంథా నుంచి మనలో ఎవరైనా మరో మార్గంలో అడుగిడితే చర్య తీసుకొనవలసింది పార్లమెంటరీ పార్టీయేనని అన్నారు, కాంగ్రెసు పార్లమెంటరీనాయకుడు. పార్లమెంటరీపార్టీ నిబంధనావళి ప్రకారం కాక, కాంగ్రెసుసంస్థ నిబంధనావళి ప్రకారం ఎ. ఐ. సి. సి. సభ్యుడన్న విషయం కాంగ్రెసు సభ్యత్వం నుంచి ప్రధానిని తొలగించిన సిండికేటు ముఠా మర్చిపోయిందని అన్నారు.

రిపబ్లికన్ పార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 13

కాంగ్రెసు పార్టీలో ఏర్పడిన చీలికదృష్ట్యా దేశంలో సోషలిజాన్ని. ప్రజా స్వామ్యాన్ని నెలకొల్పేందుకు ప్రగతిశీల శక్తులను పటిష్టవంతం చేయవలసిందిగా రిపబ్లికన్ పార్టీ నేడు అభ్యుదయకాముకులకు విజ్ఞప్తి చేసింది.

కాంగ్రెసుపార్టీలో చీలికపట్ల హర్షం వెలిబుచ్చుతూ కాంగ్రెసుపార్టీలోని అభివృద్ధికర, అభివృద్ధి నిరోధకశక్తుల మధ్య అసహజమైన సహజీవనాన్ని యీ చీలిక అంతం చేస్తుందని రిపబ్లికన్‌పార్టీ నేటొక ప్రకటనచేస్తూ పేర్కొన్నది.

బ్రహ్మానందరెడ్డి

1 వ పేజీ తరువాయి

ఏది ముఖ్యమనే విషయం యిక్కడనే ఉదయిస్తుందని అన్నారు. భవిష్యత్తును చూడాలనుకొనే వారికి. భవిష్యత్తును చూడ కూడదనుకునే వారికి మధ్యగల పోరాటమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు. ఎ. ఐ. సి. సి. సభ్యులు అధిక మొత్తంలో ప్రధానిని బలపరుస్తున్నారని చెప్పారు.

హరియానా ముఖ్యమంత్రి ప్రకటన

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంపట్ల దృఢ విశ్వాసాన్ని ప్రకటించినందుకు పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులను హరియానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ అభినందించారు.

కాంగ్రెస్‌లోని ప్రగతిశీల శక్తులకు, అభివృద్ధి నిరోధకులకు ప్రస్తుతం జరుగుతున్న పోరాటంలో ప్రతి స్థాయిలోను కాంగ్రెసు వ్యక్తులంతా ప్రధానిని ఆమె ఆర్థిక విధానాలను బలపరుస్తున్నారన్న విషయాన్ని నేడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం పూర్తిగా స్పష్టపరచిందని ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు.

కాశ్మీర్ పి. సి. సి. మద్దతు

కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీసభ్యులు, కార్యకర్తలు, శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు నేడు శ్రీనగర్‌లో సమావేశమై ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటించారు.

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వంనుండి ప్రధానిని తొలగిస్తూ సిండికేట్ ముఠా కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని విమర్శిస్తూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ న్యూఢిల్లీలో విడుదల చేసిన ప్రకటనను ఈ సమావేశం ధృవీకరించింది.

బీహార్ కాంగ్రెస్ నాయకుల మద్దతు

బీహార్‌కు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో సమావేశమై ప్రధాని నాయకత్వం పట్ల విశ్వాసాన్ని ప్రకటించినందుకు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులను అభినందించారు. ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. చారిత్రాత్మకమైన ఈ నిర్ణయం కాంగ్రెస్‌ను రక్షిస్తుందని తీర్మానంలో పేర్కొన్నారు.

సమావేశానికి అనేకమంది ఎ. ఐ. సి. సి. సభ్యులు హాజరయ్యారు.

బెంగాల్ ఎ. ఐ. సి. సి. సభ్యుల వ్యాఖ్య

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుండి ప్రధానిని తొలగిస్తూ సిండికేటు ముఠా కార్యవర్గం తీసుకున్న నిర్ణయం పార్టీ నిబంధనావళికి వ్యతిరేకమని. కనుక ఆ నిర్ణయం చెల్లదని పశ్చిమ బెంగాల్‌కు చెందిన 17 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులు ప్రకటించారు.

తారకేశ్వరి

(1వ పేజీ తరువాయి)

అధికారులు చేసిన అభ్యర్థనను శ్రీమతి సిన్హా పెడచెవిని పెట్టటంతో ఆమెను అరెస్టుచేసినట్లు డ్యూటీలో వున్న మేజిస్ట్రేటు తెలియచేశారు.

ప్రదర్శకులలో ఒకరు తన చెంపపై కొట్టారని శ్రీమతి తారకేశ్వరిసిన్హా ఆరోపించారు. ప్రదర్శకుల దౌర్జన్యాన్ని ఎదుర్కొనేందుకు తాను అక్కడ వున్నానని ఆమె అన్నారు.

తమ ముందునుండి వెళ్లవలసిందిగా కోరిన యువకుని చెంపపై శ్రీమతి సిన్హా కొట్టారని ఢిల్లీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కె. యం. భగత్ తెలియచేశారు.

అరెస్టు చేయకముందు శ్రీమతి సిన్హా ప్రదర్శకులముందు అరగంటసేపు నిలుచున్నారు. ప్రదర్శకుల దగ్గరకు పోయేందుకు పోలీసులు ఆమెను నివారించగా, అక్కడ నిలుచునేందుకు ప్రతి ఒక్కరికి హక్కు వున్నదని, ఎక్కడికైనా పోయేందుకు తనకు హక్కు వున్నదని శ్రీమతి సిన్హా అన్నారు.

పోలీసులు అరెస్టు చేసి వ్యాను దగ్గరకు తీసుకుపోతుండగా శ్రీమతి గాంధీకి అనుకూలంగా ప్రదర్శన చేయుటాన్ని నిరసించేందుకే తాను యిక్కడికి వచ్చానని శ్రీమతి సిన్హా విలేకరులకు తెలియజేశారు.

మద్రాస్‌లో హర్తాళ్

మద్రాసు, నవంబర్ 13

సిండికేట్ చర్యను నిరసిస్తూ ప్రధాన మంత్రికి మద్దతు తెలియచేస్తూ పోర్టుట్రస్టు కార్మికులు హర్తాళ్ పాటించడంతో మద్రాసు హార్బరులో పని పూర్తిగా స్తంభించిపోయింది. నగరంలో అనేక షాపులు మూసి వేయబడ్డాయి.

హర్తాళ్ పాటించవలసిందిగా శ్రీ జి. భువరహాన్, కన్నదాసన్ (ఎ. ఐ. సి. సి. సభ్యులు) శ్రీ కళ్యాణసుందరం, ఎ. యస్. కె. అయ్యంగారు (కమ్యూనిస్టు నాయకులు) పిలుపిచ్చారు.

నగరంలో వివిధ ప్రాంతాల్లో చాలా షాపులను కూడ నేడు మూసివేశారు. కార్యకర్తలు ప్రదర్శన జరిపారు.

రాష్ట్రంలో కేంద్ర బృందం పర్యటన

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, నవంబరు 13

కేంద్ర అధ్యయన బృందం తుపానుకు గురయిన ప్రాంతాలలో పర్యటిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియ చేశారు.

ఢిల్లీలో వున్నప్పుడు తుపాన్ వలన జరిగిన నష్టాన్ని ప్రధాన మంత్రికి వివరించానని శ్రీ రెడ్డి తెలియచేశారు. అపారనష్టం జరిగినందున ప్రధానమంత్రి విచారాన్ని వ్యక్తంచేస్తూ కేంద్రం వీలయినంత సహాయాన్ని అందిస్తుందని హామీ యిచ్చారని ముఖ్యమంత్రి అన్నారు.

తుపాన్ బీభత్సం వలన జరిగిన నష్టాన్ని సమీక్షించేందుకు రాష్ట్రమంత్రివర్గం నవంబర్ 17 న సమావేశమవుతుంది. తుపానుకు గురిఅయిన ప్రాంతాలలో సాధ్యమైనంత త్వరలో పర్యటిస్తానని అన్నారు.

ప్రజా సమితికి చెన్నారెడ్డి రాజీనామా?

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 13

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్ష పదవికి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి రాజీనామా చేసినట్లు, కేంద్ర కార్యావరణసమితి అధ్యక్షపదవిని తిరిగి ఉపసంహరించుకున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ప్రజాసమితిలో కాంగ్రెసువారికి, కాంగ్రెసేతరులకు ఒకవైపున. కాంగ్రెసులోని వివిధ ముఠాలమధ్య మరోవైపున తీవ్ర అభిప్రాయభేదాలున్నవి.

శ్రీ చెన్నారెడ్డి ప్రజాసమితి అధ్యక్ష పదవిని చేపట్టేందుకు ముందుగానే సహలీకృతుడైన తమవరి విద్యార్థి నాయకుడు శ్రీ శ్రీధర్‌రెడ్డి నాయకత్వాన పెద్ద విద్యార్థుల వర్గం విడిపోయి పోటీ ప్రజా సమితిని నెలకొల్పిన విషయం పాఠకులకు విదితమే.

తదుపరి శ్రీ కొండా లక్ష్మణ్ ముఠాను, శ్రీ చెన్నారెడ్డి ముఠా మరో ఒక వైపున, కాంగ్రెస్ వారికి, కాంగ్రెసేతరులకు మధ్య అభిప్రాయభేదాలు పెరిగాయి.

కాంగ్రెసుపార్టీ నుండి వైదొలగి ప్రతిపక్షంలో వుండవలసిందిగా ప్రజాసమితిలోని కాంగ్రెసేతరులు డిమాండ్ చేస్తున్నారు. అయితే అది వీరికి అంగీకారంగాలేదు.

శ్రీ చెన్నారెడ్డిని టీబోర్డు ఛైర్మన్‌ను చేసి పునరావాసం కల్పించనున్నారని గత మాసంగా జంట నగరాలలో వదంతులు వ్యాపించివున్నవి.

చెన్నారెడ్డి పెత్తందారీ తనంతో ప్రజాసమితి కార్యకర్తలు, నాయకులు కొందరు విసుగు చెందినట్లు ప్రజాసమితి సన్నిహిత వర్గాలు తెలిపాయి.

ఆగ్రా సందర్శన

హంగరీ అధ్యక్షునిచే

ఆగ్రా, నవంబరు 13

హంగరీ అధ్యక్షుడు పాల్‌లొసాంగి నేడు సతీ సమేతంగా తాజ్‌మహల్‌ను, ఆగ్రా కోటను సందర్శించారు.

కాలంచెల్లిన లేబర్ కమిషన్ సిఫార్సులు

త్రైపాక్షిక కార్మిక మహాసభలో డాంగే ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 13

జాతీయ లేబర్ కమిషన్ సిఫారసులు కాలం చెల్లినవిగా వున్నాయని, వాటిని గురించి తీవ్రంగా ఆలోచించవలసిన పనిలేదని నిన్న ఢిల్లీలో ప్రారంభమయిన త్రైపాక్షిక కార్మిక మహాసభలో మాట్లాడుతూ ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ డాంగే అన్నారు.

గత సెప్టెంబరులో జరిగిన కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సందర్భంగా, కమిషన్ అవలంబించిన పక్షపాత వైఖరి కారణంగా దాని ప్రతిష్ఠమంటగలిసిందని స్పష్టంచేశారు.

సమ్మె, వేతనాలు వగైరాల విషయంలో కమిషన్ సిఫారసులు అభివృద్ధి నిరోధకంగా వున్నాయని చెప్పారు. కార్మికుల సమ్మె హక్కును కమిషన్ సిఫారసులు కుదించుతున్నాయి. అటువంటప్పుడు పనికిమాలిన కమిషన్ సిఫారసులను కార్మికవర్గం తిరస్కరించక తప్పదని పేర్కొన్నారు.

కమిషన్ ఏకగ్రీవ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించాలని యజమానుల ప్రతినిధులు కోరారు.

గమనిక

నేటి విశాలాంధ్ర 4 వ పేజీలో 7 వ కాలములో శ్రీ అచ్యుత మీనన్ ప్రస్తుతం కేరళ పార్టీ కార్యదర్శిగా చెప్పబడింది. ఆయన మాజీ కార్యదర్శి మాత్రమే. ప్రస్తుత కార్యదర్శి శ్రీ కుమారన్.

ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థుల ఘన విజయం

తాడేపల్లిగూడెం డిపోలో

(విశాలాంధ్ర విలేకరి)

తాడేపల్లిగూడెం నవంబరు 13

తాడేపల్లిగూడెం ఆర్. టి. సి. డిపో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి నేడు జరిగిన ఎన్నికలలో ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. ఐ. యన్. టి. యు. సి. యూనియన్ అభ్యర్థులు ఘోర పరాజయం పొందారు.

సొసైటీ మొత్తం ఓట్లు - 171, పోలైన ఓట్లు - 149, చెల్లని ఓట్లు - 2.

విజయం సాధించిన ఎంప్లాయిస్ యూనియన్ అభ్యర్థులు ముగ్గురికి వచ్చిన ఓట్ల వివరాలు :

1. శ్రీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు	133
2 శ్రీ యాతా సూర్యనారాయణ	125
3. శ్రీ యం. రంగారావు	122

ఐ. యన్. టి. యు. సి. ఆర్గనైజర్ శ్రీ డి. వెంకటరత్నంకు 30 ఓట్లు మాత్రమే లభించాయి.

1967 లో జరిగిన ఎన్నికలలోకూడా ఈయన ఘోర పరాజయం పొందారు.

కాంగ్రెస్ సభ్యత్వానికి బ్రహ్మానంద దరఖాస్తు

న్యూఢిల్లీ, నవంబరు 13

ఇటీవలి వరకు జనసంఘం లోక్ సభ సభ్యునిగా వున్న స్వామి బ్రహ్మానంద నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యత్వాన్ని కోరారు.

కాంగ్రెసేతర సభ్యులు కొందరు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యత్వం కొరకు దరఖాస్తులు పెట్టుకున్నారని, వాటిని కార్యవర్గం పరిశీలిస్తుందని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పారు.

శ్రీ బ్రహ్మానందతోపాటు మరో కాంగ్రెసేతర సభ్యుడు కూడా నేడు పార్లమెంటరీ సమావేశానికి హాజరైనారు. ఆ వ్యక్తి ఎవరో తక్షణం తెలియలేదు.

ప్రధానికి గుజరాత్ కాంగ్రెసు నాయకుని మద్దతు

అహ్మదాబాద్, నవంబర్ 13

కాంగ్రెసు పార్టీ 10 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు. కమ్యూనిజం ప్రభావాన్ని అరికట్టేందుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి వెనుక సమీకృతం అవవలసిందిగా గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ విజయ కుమార్ త్రివేది నేడు కాంగ్రెసు నాయకులకు విజ్ఞప్తి చేశారు.

బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన ఆర్థిక కార్యక్రమం సిండికేటు నాయకులకు దిగ్భ్రాంతిని కలిగించిందని. అందుకని వారు వెంటనే రాష్ట్రపతి పదవికి అభ్యర్థి ఎన్నిక విషయంలో ప్రధానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారని శ్రీ త్రివేది పేర్కొన్నారు.

ఇటువంటి పెత్తందారీ వైఖరిని దేశంలోని కాంగ్రెసు వాదులుగాని, ప్రగతిశీల శక్తులు కాని సహించరని ఆయన అన్నారు.

కాంగ్రెసు పార్టీనుండి శ్రీమతి గాంధీని తొలగించడాన్ని నిన్న రాత్రి గుజరాత్ లెజిస్లేటివ్ పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీమతి కాంతాబెన్ పటేల్ ఖండించారు.

దురదృష్టకర నిర్ణయమని నరసింగరావు వ్యాఖ్య

హైదరాబాద్, నవంబరు 13

కాంగ్రెసు పార్టీ నుండి శ్రీమతి ఇందిరాగాంధిని తొలగిస్తూ సిండికేటు కార్యవర్గం నిర్ణయం దురదృష్టకరమైనదని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడిక్కడ అన్నారు.

దేశంలోను, విదేశంలోను శ్రీమతి గాంధీకి లభించిన గౌరవం దృష్ట్యా ఈ నిర్ణయం మరింత బాధాకరమైనదని ఆయన అన్నారు.

మృతుల సంఖ్య 168 కి పెరుగుదల

తుపాను బీభత్సంలో

హైదరాబాద్, నవంబరు 13

రాష్ట్రంలో ఇటీవల జరిగిన తుపాను బీభత్సంలో మృతులసంఖ్య 168 కి పెరిగినట్లు నేడిక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన తాజా సమాచారం తెలుపుతున్నది.

జిల్లావారీ మృతుల సంఖ్య: పశ్చిమ గోదావరి 59 తూర్పుగోదావరి 57, కృష్ణా 48, విశాఖపట్నం 4.

ఖమ్మం జిల్లాలో 10 మంది చనిపోయినట్లు ధృవీకరించబడని వార్తలు తెలుపుతున్నవి.

నవంబరు 14 న అమెరికా చంద్రలోక రెండవ యాత్ర - అపోలో-12

అమెరికన్ సోమగాములు [ఎడమనుండి కుడికి] చార్లెస్ కాన్రాడ్, రిచర్డ్ గోర్డన్ (మాడ్యూల్ పైలెట్) అలెన్‌బీన్ (లూనార్ మాడ్యూల్ పైలెట్).



సోమగాములు చంద్రునిపై దిగే స్థలం : అపోలో 11 దిగిన స్థలానికిది పశ్చిమంగా 400 కిలోమీటర్ల దూరంలో ఉంది. (తుపాను సముద్రం)



1971 లో చంద్రునిపై దిగే సోమగాములు చంద్రుని ఉపరితలంపై తిరగడానికి ఉపయోగించేకార్లలో ఒక నమూనా. దానిబరువు180 కిలోగ్రాములు;గంటకు 15 కిలోమీటర్ల వేగంతో ఇది నడువగలదు

ఉభయ గోదావరి జిల్లాల్లో తుపాను బీభత్సం

వివిధ తాలూకాల్లో నష్టాల వివరాలు

ఏలూరు, నవంబరు 13

నవంబరు 7 వ తేదీన సంభవించిన పెను తుపానులో విపరీత నష్టం పొందిన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వివిధ ప్రాంతాలనుండి కోటానుకోట్ల విలువగల ఆస్తులు పంటలు ధ్వంసమైపోయిన నష్టాల వివరాలు ధారావాహికంగా అందుతున్నాయి.

ఈనెల 7 వ తేదీ తుపాన్ గాలుల వల్ల కోనసీమ (రాజోలు, అమలాపురం, కొత్తపేట తాలూకాలలో) వ్యక్తిగత ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు మొత్తం నష్టం 15 నుంచి 20 కోట్ల రూపాయలవరకు ఉండవచ్చునని అంచనా వేశారు. గాలులకు కొబ్బరి, అరటి, చెరకు తోటలు విపరీతమైన నష్టానికి గురయ్యాయి. అవిగాక ఫలవృక్షాలన్నీ సమూలంగా ధ్వంసమయ్యాయి. కొబ్బరితోటల లోని కొబ్బరిచెట్లలో ముచ్చెట్లు 20 శాతం, బోడ్డెట్లు 40 శాతం కూలిపోయినవి. గతంలో గాలివానవల్ల 10 సంవత్సరాలకు తిరగబడిన యీ కొబ్బరితోటలు మరి 15 ఏళ్ళవరకు రైతులకు ఏవిధమైన ఫలసాయం అందచేయలేవని, వీటికి నెంబారీగా జీవన భృతి కలిగించుచున్న ఈ తోటలు సర్వనాశనమవటంతో రైతులు నిరాశ, నిస్పృహలతో కృంగిపోతున్నారు. రైతులకు ప్రభుత్వం తక్షణ సహాయం అన్ని విధాల అందించి ఆదుకోక పోయినచో ఆకలి మంటలు వ్యాపించే ప్రమాదముంది.

కోనసీమతో మిగతా ప్రాంతాలకి వార్తా సౌకర్యాలు లేవు. కరెంటు స్తంభాలు తీగెలు చాలాచోట్ల తెగి, పడిపోయి కోనసీమ అంధకార బంధురమైంది. 15 రోజుల తరువాతకూడ విద్యుచ్ఛక్తి సప్లయి జరుగునన్నది అనుమానాస్పదమే.

ఇండ్లు, పాఠశాలలు ధ్వంసం

పాకలు కూలిపోయినవి. పెంకుటిళ్ళ మీద పెంకులు ఎగిరిపోయినవి. పాఠశాలలు కూలిపోయినవి. రోడ్లపై చెట్లు పడి రహదారి సౌకర్యములు దెబ్బతిన్నాయి.

ఈ ప్రాంతంలో పని చేయుచున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గతంలో వలెనే "ఎడ్వాన్సు జీతము"లు యిప్పించి కష్టములో నున్నవారిని కాపాడాలని ప్రభుత్వం వెంటనే తగినన్ని నిధులు వెంటనే మంజూరు చేయాలని తూర్పు గోదావరిజిల్లా ఉపాధ్యాయ నాయకులు శ్రీ ఎం. వి. ఎస్. రామచంద్రమూర్తి కోరుతున్నారు.

భీమవరం తాలూకాలో 25 మంది మృతి :

భీమవరం తాలూకాలో ఇప్పటికి అందిన అధికార అంచనాల ప్రకారం 25 మంది మృతిచెందినట్లు తెలియవచ్చింది.

భీమవరం తాలూకాలో వరిగుంటపాడు పిచాడు గొల్లవానితిప్ప, గుంటపాడు, పాత పూసలమూరు, కొత్తపూసలమూరు, దొంగపండి, లోసరి, గిరిమెళ్ళదిబ్బ నాగిడిపాలెం నాగేంద్రపురం, వినాయకపురం, రెడ్డిచెరువు రామాయణపురం, దెయ్యాలతిప్ప గ్రామాల్లో మొత్తం 7 వేల ఎకరాల ఆయకట్టుగల వంట పొలాలు పూర్తిగా పాడైపోయాయి. నష్టం రు. 60 లక్షల వరకూ వుంటుంది. పెంకుటిళ్ల కప్పులు ఎగిరిపోయాయి. పూరి గుడిసెలు దూలాలతో యున్న యిండ్లు మొత్తం 2 వేల 5 వందలవరకు కూలిపోయాయి. 13 గ్రామాల్లో మొత్తం పశువులు, గొర్రెలు, మేకలు 2 వందలవరకూ చనిపోయాయి. కొత్త పూసలమూరు, పాతపూసలమూరు మధ్య చేపలు పట్టుకోడానికి వచ్చిన వీరవాసర ప్రాంతం వడ్డెరలు తండ్రీ కొడుకు చచ్చిపోయారు.

ఒక స్త్రీ, ఒక బాలిక మృతి

తోకతిప్పవద్ద లాంచిమునిగి ఒక స్త్రీ మృతి చెందింది. నాగిడిపాలెంలో ఒక బాలిక మృతి చెందింది. ఈ గ్రామంలో కల ఒకే ఒక పాఠశాల కూలిపోయింది. తుపాన్ తాకిడివల్ల ఎనమదుర్రుడ్రెయిన్ ఎగదన్ని నాగిడిపాలెం రేవులో గండిపడి ఊరులోకి నీరు ప్రవహిస్తున్నది. ఈ గ్రామానికి దక్షిణంగాయున్న ప్రాంతంలో 3 అడుగులలోతు నీటిలో ఇండ్లు మునిగివున్నాయి.

మత్స్య కార్మికులకు సహాయానికై విజ్ఞప్తి

లోసరిగుండపాడు మిగిలిన గ్రామాల్లో గంపగిరిలు, గిడసవలలు, తేడావలలు, నావలు, బుర్రదోనెలు, వేలాది కొట్టుకు పోయాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మత్స్య కార్మికులకు సహాయం చెయ్యాలని, నాగిడిపాలెం ఫిషర్‌మెన్ ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంటు నాగిడి సాంబమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

కృష్ణాజిల్లా చినగొల్లపాలెంలో లాంచి మునిగి కనిపించుటలేదు.

నాగిడిపాలెం, ముత్యాలపల్లెవద్ద ధాన్యం రవాణా చేస్తున్న, 6 పడవలు మునిగిపోయాయి.

కృష్ణా జిల్లా లక్ష్మీపురం లాకువద్ద లాంచి మునిగి సరంగుకు మృతిచెందినారు.

నర్సాపురంతాలూకా పాతపాడుగ్రామంలో వేటకువెళ్ళిన మత్స్య కార్మికుడు ఒకడు మృతి చెందాడు.

కలవపూడి, కొండాడలంక ఏరియాలో వ్యవసాయంకోసం కాపురముటున్న పేద రైతాంగం తాలూకు 60 ఇండ్లు కూలి కొట్టుకొని పోయాయి.

8 లాంచీల మునక

ఎనమదుర్రు కాల్వలో మొత్తం భీమవరంనుండి చినగొల్లపాలెం వరకూగల ప్రాంతంలో 8 లాంచీలు మునిగిపోయాయి. లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. కేంద్ర మంత్రి కె. యల్. రావు, వావిలాల గోపాలకృష్ణయ్య తుపాన్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించారు.

విస్సాకోడేరు సమితిలో రు. 12 కోట్ల నష్టం

విస్సాకోడేరు సమితిలో ఇటీవల తుపాను మూలంగా మొత్తం రు. 12 కోట్ల నష్టం వాటిల్లినట్లు సమితి అధ్యక్షులు శ్రీ మరక రాజు వెంకటాపతిరాజు తెలియజేసిన క్రింది వివరాలనుబట్టి తెలుస్తోంది.

విస్సాకోడేరు పంచాయితీ సమితి ఏరియాలో 40 000 ఎకరముల వరిపంట నీటిలో పూర్తిగా మునిగిపోయి 3 కోట్ల రూపాయల నష్టం కలిగింది.

5,000 కొబ్బరిచెట్లు పడిపోయినవి. మిగిలినవాటికి కాయలు పూర్తిగా పోయి 5 సంవత్సరములవరకు కాపుకురాపు నష్టం 6 కోట్ల రూపాయలు వుంటుంది.

మొత్తం 100 ఎకరములు అరటితోటలు పూర్తిగా పడిపోయి 30,000 రూపాయల నష్టం కలిగింది.

3 వేల ఎకరములు చెరకు తోటలు పడిపోయి, విరిగిపోయి ఒక కోటి రూపాయల నష్టం సంభవించింది.

40 ఎకరముల నిమ్మతోటలు నేలమట్టమై 1 లక్ష రూపాయలు నష్టం కలిగింది.

సమితి ఏరియాలో 10 000 తాటాకు యిళ్లు, 4 వేల పెంకుటిళ్లు కూలిపోయి ఒక కోటి రూపాయలు నష్టం కలిగింది

14 గ్రామములలోని సమితి రోడ్లు సుమారు 25 మైళ్ళ పొడవుగలవి దెబ్బతిని రు. 10 లక్షలు నష్టం వాటిల్లింది.

30 గ్రామములలోని 100 మైళ్ళ నిడివిగల పంచాయితీ రోడ్లుకూడ పాడైపోయినవి. వానివల్ల నష్టము రు 5 లక్షలు.

సమితిలో మొత్తం 150 స్కూలు భవనములు, షెడ్లు దెబ్బతిన్నవి. 40 సమితి సొంతబిల్డింగులలో 25 కూలిపోయినవి. దాని వల్ల నష్టము రు 10 లక్షలు.

వీరవాసరం, కొణితివాడ పంచాయితీలలో మార్కెట్ షెడ్లు కూలిపోయాయి.

వృక్షములుపడిపోయి రాకపోకలకు అవరోధము కలిగినది. టెలిఫోన్ స్తంభములు - విద్యుద్దీపస్తంభములు నేలమట్టమైనవి. యివి బాగుచేయటకు సుమారు 15 రోజులుపట్టును.

5 గురు మృతి

ఈ సమితి ఏరియాలో తుపాను వల్ల 5గురు వ్యక్తులు చనిపోయారు. 150 పశువులు దూడలు చచ్చిపోయినట్లు యిప్పటివరకు తెలుస్తున్నది.

ఈ సమితి ఏరియాలో కొత్తపూసలమర్రి దెయ్యాలతిప్ప - దిబ్బమర్రు-యనమదుర్రు అనాకోడేరుగ్రామములు పూర్తిగా జలమయమై అక్కడి ప్రజలు నిరాశ్రయులైరి. స్థానిక నాయకులు పూనుకొని కొంత సహాయం చేసినప్పటికీ ప్రభుత్వ సహాయమెంతైనా అవసరం.

బందరు తాలూకాలో

కృష్ణాజిల్లా బందరు తాలూకాలో తుపాను బీభత్సం మూలంగా పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి ఇళ్ళన్నీ లేచిపోయాయి చేనేత కార్మికుల యిళ్ళు కూలిపోవటమే గాక, మగ్గాలు తదితర పరికరాలు కూడా పనికి రాకుండా పోయాయి.

పల్లపు నీటివాలు ప్రాంతంలోని సుమారు 500 ఎకరాలు పూర్తిగా మునిగిపోయాయి.

లజ్జబండ స్కీములో తమవాడను తప్పక చేర్పించాల్సిందిగా యీ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

కలిదిండిలో 2000 యిండ్లు ధ్వంసం

కైకలూరు తాలూకా కలిదిండి గ్రామంలోని 2500 ఇండ్లకుగాను 2000ఇండ్లకు పైగా ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా మిలటరీపేట మద్దవానిగూడెం, బరెంకలపల్లి, లోడిదలంక, సంతోషపురం హరిజనవాడలలోను సుమారు 1000 మందికిపైగా హరిజనులు నిరాశ్రయులయ్యారు.

అరటి, కొబ్బరి తోటలకు అపార నష్టం

తూర్పుగోదావరిజిల్లా వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ బడుగు నారాయణమూర్తి క్రింది ప్రకటన చేస్తున్నారు.

పెనుతుపాను మూలంగా జిల్లాలో వంట పొలాలకు, అరటి, కొబ్బరి తోటలకు ఇతర పంటలకు అపారమైన నష్టం వాటిల్లింది. పేద రైతుల జీవనాధారానికి ఎంతో నష్టం కలిగింది.

ఇక వ్యవసాయ కార్మికులకు వున్న కొంపా, గోడుపోయి నిలువనీడలేక అల్లాడిపోతున్నారు.

ఈపరిస్థితులలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా అత్యవసర ప్రాతిపదికపై కరవు నివారణ సహాయమొనర్చి పేద వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి. కొంపా గోడు పోయి [illegible] ఇక్కట్లు పడుతున్న వారికి తిరిగి ఇండ్లు వేసుకొనుటకు తాడిచెట్లు, వాసాలు, డబ్బు విరివిగా అందచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తాలూకాసంఘ కార్యకర్తలు వెంటనే జరిగిన నష్టాన్నిగూర్చి వివరాలు సేకరించి తాలూకా తహసీలుదార్లను ఇతర ప్రభుత్వ అధికార్లను కలుసుకుని వ్యవసాయ కార్మికులకు పెద్దయెత్తున సహాయం చేయాల్సిందిగా కోరాలి.

ఆకివీడు సమితి ప్రాంతంలో నష్టాలు

ఆకివీడు, నవంబరు 11

("విశాలాంధ్ర విలేకరి")

పశ్చిమ గోదావరిజిల్లా ఆకివీడు సమితి ప్రాంతంలో తుపాన్‌వల్ల ఒక భయానకమైన పరిస్థితి ఏర్పడింది. 6 నెలలలో వరుసగా 3 దఫాలు పంటలకు విపరీతమైన నష్టంఏర్పడినందున రైతులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వున్నారు. ఆకివీడు, సిద్దాపురం, దర్భాపురం అగ్రహారం మొదలగు గ్రామాలలో నివసించే నిరుపేదలు ఆకివీడులో వుండటానికి సరియైన తావులేక మెయిన్‌బజారు అరుగులమీద నివాసం చేస్తున్నారు.

ఈ పరిస్థితి చూచిన వారికి హృదయం కరగక మానదు. రైస్‌మిల్లులకు ప్రసిద్ధ గ్రామమయిన ఆకివీడు మిల్లులకు ముఖ్యంగా విజయలక్ష్మి రైస్ మిల్లుకు సుమారు 1 లక్ష రూపాయలు నష్టంవుంటుందని తెలుస్తున్నది. స్థానిక టూరింగ్ సినిమాహాలు కూడా నేలమట్టం అయింది. గ్రామంలో పూరిళ్ళు యావత్తూ ఎందుకూ పనికిరాకుండా పోయినవి. పశువులకుకూడ విపరీతనష్టం సంభవించింది.

భీమవరం,ఏలూరు రోడ్డులమధ్య మొత్తం చెట్లు యావత్తూ పడిపోయి జనాభా నడవటానికి కూడా వీలు లేకుండా పోయినవి. టెలికమ్యూనికేషన్స్, వార్తా సంబంధాలు, విద్యుచ్ఛక్తి సరఫరా పూర్తిగా చెడిపోయినవి. ఇంతవరకు ఏమీ బాగుపడలేదు

శాసనసభ్యులు శ్రీ కప్రెడ్డి కుసుమేశ్వరరావు తుపానువల్ల దెబ్బతిన్న గ్రామాలకువెళ్ళి బాధితులను పరామర్శించారు.

చేనేత కార్మికుల దుస్థితి

పెనుతుపానువల్ల తూర్పుగోదావరిజిల్లాలో చేనేతవారి కుటుంబాలు ఛిన్నాభిన్నమై, నిరాశ్రయులతో అనేక ఇక్కట్లకు గురయ్యారనీ, ఈ దుస్థితిని తొలగించేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ, జిల్లా చేనేతసంఘ అధ్యక్షులు శ్రీ అల్లక తాతాచార్యులు, జిల్లా చేనేత సహకార సంఘాల యూనియన్ అధ్యక్షులు శ్రీ నక్కిన వంటాశరి క్రింది ప్రకటన చేశారు.

ఎన్నడూ కనీ,విని ఎరుగని తీవ్రమైన పెనుతుపాను సంభవించి జిల్లాలో చేనేతవారి ఇళ్ళుకూలిపోవడం - నేతపరికరాలు ధ్వంసం కావటం జరిగింది మగ్గాలు ఉన్న [illegible] పాడైపోయాయి. ఇళ్ళుకూలిన కారణంగా అనేక ప్రాంతాల్లో చేనేత కుటుంబాలు నిరాశ్రయమైనాయి. పనులు చేసుకోవటానికి సావకాశంలేక పస్తులకు గురవుతున్నారు.

ఈ దుస్థితినుండి చేనేత కార్మికులు తమంతతాముగా బైటపడేందుకు మార్గం లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నందున, ప్రభుత్వం వెంటనే పూనుకుని సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వున్నది నేతపరికరాలను సమకూర్చటానికి ఇళ్ళను పునర్నిర్మించుకోవటానికి - తగు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం వెంటనే కల్పించాలని కోరుతున్నాం.

గునపర్రు గ్రామంలో నష్టం

పశ్చిమ గోదావరిజిల్లా గునపర్రు గ్రామంలో 550 ఎకరాల వరిపొలాల్లో 4 అడుగులలోతున నీరు నిలిచిపోయింది. 46 ఇండ్లు కూలిపోయాయి నిరాశ్రయులకు రెవిన్యూ అధికారులు సహాయ కార్యక్రమం ప్రారంభించారు.

వై-రామవరం పబ్లిక్ హెల్త్ సెంటర్లో రు. 5 వేల మందులు మాయం!!!

తప్పుడు ఖర్చులు వ్రాసిన మరో 8 వేల రూపాయల మందుల సంగతేమిటి?

(విశాలాంధ్ర విలేకరి)

అడ్డతీగెల, నవంబరు 13

తూర్పుగోదావరి జిల్లా అడ్డతీగెల సమితికి చెందిన వై. రామవరం పబ్లిక్ హెల్తు సెంటరులో ఈ నెల 4వ తేదీన సీళ్ళుతాళాలు మామూలుగా ఉండగానే బీరువాల్లో 5 వేల రూపాయల మందులు మాయమయ్యాయి. బదిలీ అయిపోయిన డాక్టరు శ్రీ జి. గోపాల రెడ్డి అడ్డతీగెల డాక్టరు శ్రీ రామారావుకు 5 వ తేదీని ఛార్జివప్పగించిన సందర్భంలో ఈ గుట్టు బయట పడింది.

ఇంత వరకు పోలీసు రిపోర్టు ఇవ్వలేదు. కాకినాడ డి. యం. ఓ. సలహా కొరకు పాత డాక్టరు సరాసరి వెళ్ళి పోవటం జరిగింది.

ఈ మోసం ఆసుపత్రి సిబ్బందిలోనే జరిగిందని, అడ్డతీగెల, రామవరం లోనే దొంగిలించిన మందులు పట్టుబడవచ్చునని ప్రజలు అభిప్రాయ పడుచున్నారు.

డాక్టర్ శ్రీ గోపాలరెడ్డి ఆసుపత్రి వచ్చిన పెద్దమనుషులతో "సీళ్ళు తాళాలు ఉండగానే మందులు అడ్డతీగెల పోతున్నా యని ఇక్కడనుండి బదిలీ చేయించుకపోతానని, అంటుండేవాడు.

1968 సెప్టెంబరు 21 నుండి ఆసుపత్రి ప్రారంభించినది మొదలు ఈ 14 మాసముల నుండి రు. 1400 ల మందులుకూడా ఖర్చయి వుండవనీ, రోజుకు 4 లేక 5 గురు కంటె మించి రోగులు రావటం లేదని. ఈ సెంటరుకు సప్లయి చేసిన దరిదాపు 20 వేలరూపాయల మందులలోను 7 లేక 8 వేలరూపాయల మందులు తప్పుడుఖర్చులు వ్రాసియుండవచ్చునని బహిరంగంగా చెప్పుకొంటున్నారు.

అడ్డతీగెలలో కొత్తగా పెట్టిన మందుల షాపు రామవరం సెంటరునుండి రహస్యంగా దొంగిలించిన మందులు అమ్మకం కొరకేనని ఇక్కడ అమ్ముడుపోగా మిగిలిన మందులు ఏలేశ్వరం, రాజమండ్రి మందులషాపులకు పోతున్నట్లు వదంతులు వినిపిస్తున్నాయి.

వెనుకబడిన గిరిజనులను ఆదరించే ఆసుపత్రి సిబ్బందిని వెయ్యాలని, పక్కా బిల్డింగులు కట్టేవరకు చవిటిదిబ్బలుగాని, రాయిపర్తిగాని తాత్కాలికంగా ఆసుపత్రిని మార్చాలని, దొంగిలించిన 5 వేల రూపాయల మందులు, తప్పుడు ఖర్చులు వ్రాసిన 8 వేల రూపాయల మందులు గురించి, ప్రభుత్వ ప్రస్తుతంవున్న సిబ్బందిని బదిలీ చేసి, సరియైన విచారణ జరిపి నేరస్తులపై తగినచర్య తీసుకోవాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు.

దివి తాలూకా రైతు మహాసభ

చల్లపల్లిలో ఈ నెల 16 న

చల్లపల్లి, నవంబరు 13

దివి తాలూకా రైతు మహాసభ చల్లపల్లి కమల్ టాకీసులో ఈ నెల 16 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుంది

చల్లపల్లి షుగర్స్ ఏరియా చెరకు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షులు శ్రీ తుమ్మల వెంకట రత్నం అధ్యక్షత వహిస్తారు. కృష్ణాజిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ చండ్ర రామలింగయ్య సభను ప్రారంభిస్తారు.

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు, మొవ్వ పంచాయితీసమితి అధ్యక్షులు శ్రీ తాతా వెంకటస్వామి, శాసనసభ్యులు శ్రీ పూల సుబ్బయ్య ప్రసంగిస్తారు.

నర్సంపేట తాలూకా బంజరు సాగుదార్ల సత్యాగ్రహం

నర్సంపేట, నవంబరు 13

వరంగల్‌జిల్లా నర్సంపేట తాలూకా ఆఫీసుముందు అక్టోబరు 30 తేదీన 45 మంది 31 వ తేదీన 84 మంది బంజరు సత్యాగ్రహులు సత్యాగ్రహంచేయగా, పోలీసులు అరెస్టుచేసి సాయంత్రం 5 గంటలకు విడిచిపెట్టారు.

వెంగలమ్మచెరువుగ్రామంలో అక్టోబరు విప్లవదినోత్సవసభ

వెంగలమ్మచెరువు, నవంబరు 13

అనంతపురంజిల్లా వెంగలమ్మ చెరువులో ఈనెల 7వ తేదీన అక్టోబరు విప్లవదినోత్సవ సభ జరిగింది.

సభకు శ్రీ కె. ఆర్. వీరన్న అధ్యక్షత వహించారు. శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

మధ్యాహ్నం 2 గంటలకు వియత్నాం సంఘీభావ సదస్సు జరిగింది.

అనంతపురం జిల్లాలో అరెస్టు చేసిన శ్రీ టి. నాగిరెడ్డి ప్రభృతులను విడుదల చేయాలనీ, వియత్నాం విప్లవ ప్రభుత్వాన్ని భారత్ గుర్తించాలనీ. యింకా పలు తీర్మానాలు చేశారు.

రాజమండ్రి వద్ద బయటపడిన శిలాశాసనం

రాజమండ్రి, నవంబరు 12

రాజమండ్రికి 10 మైళ్ళ దూరంలోగల మధురపూడిగ్రామంలో చెరువు వద్ద సుమారు 3 అడుగుల నల్లరాతిపై నాలుగు వైపులున్న ఒక శాసనమును ఆంధ్ర కేసరి యువజన సమితివారు కనుగొన్నారు.

దీనిని రాజమండ్రిలోని శ్రీ రాళ్ళబండి సుబ్బారావు ప్రభుత్వ వస్తు ప్రదర్శనశాలకు తరలించి పరిశోధించి ప్రకటించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వ పురావస్తుశాఖ అధికారులకు సమితి విజ్ఞప్తి చేసింది

గండికోట జోగినాధం మృతికి సంతాపం

పెద్దాపురం, నవంబరు 12

నాటక రంగస్థల హాస్యనటుడు శ్రీ గండికోట జోగినాధం మృతికి తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం లలితకళా సమితి అధ్యక్షులు శ్రీ దంటన కోటేశ్వరరావు ఇటీవల జరిగిన సమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ విచారం వ్యక్తం చేశారు.

(వి. వి.)

ఫారెస్టు ఉద్యోగుల అవినీతి చర్యలు

తీవ్ర పరిణామాలు సంభవించగలవని శ్రీశైలం ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్ హెచ్చరిక

శ్రీశైలం, నవంబరు 12

శ్రీశైలం ప్రాజెక్టులోని ఫారెస్టు ఉద్యోగుల అవినీతి చర్యలు, దురాగతాలు రోజురోజుకీ మితిమీరి పోతున్నాయి. పైగా ఇదేమిటని ప్రశ్నించిన కార్మిక నాయకులపై అక్రమ కేసులు పెట్టి కోర్టులచుట్టూ తిప్పటం పరిపాటయింది. ఈ దురాగతాలను యికనైనా మానుకొననిచో తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని హెచ్చరిస్తూ వెంటనే పై అధికార్లు తగిన చర్య తీసుకోవలసిందిగా శ్రీశైలం ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్ డిమాండ్ చేస్తున్నది.

ప్రతిరోజు అడవికి వెళ్ళి వంట చెరకు, ఎండు పుల్లలు నెత్తి మోపులద్వారా తెచ్చుకొనే బీద కార్మికులను వీరు దారి కాచి బీద వారనే జాలి కూడా చూపక విచక్షణారహితంగా కొట్టుచూ, తిట్టుచూ విపరీతమైన లంచాలు వసూలు చేసుకొంటున్నారు. ఈ విధంగా అక్రమంగా వేలకు వేలు ఆర్జిస్తున్నారు.

అంతేగాక వీరి తుచ్ఛమైన అవినీతికర చేష్టలు మితిమీరి యీ మధ్యనే ఒక బీద ఆదివాసి పశువుల మేతకని అడవికి వెళ్ళితే పశుప్రాయులైన : సుబ్బయ్య అనే వాచర్ శ్రీనివాసులు అనే గార్డు బలాత్కరించారు.

అలాగే, ప్రాజెక్టు ఏరియాకు పొట్టకోసు కోవడానికై వచ్చిన వేలాది బీద జనానికి డిపార్టుమెంటు ఇండ్లు కట్టియివ్వకపోగా స్వయంగా వీరే నిర్మించుకొంటే ప్రతిగుడిసెకు రు. 15 లు మొదలుకొని, 50 రూపాయల వరకు లంచాలు వసూలు చేసుకోవడము అలవాటైపోయింది. ఇవ్వలేని వారు ఎవరైనా ఉంటే పూర్తిగా నిర్మాణము అయి ఉన్న గుడిసె అప్పటికప్పుడు నేలమట్టం కావల్సిందే. యీ ఘనకార్యమంతా శ్రీ ఆర్. జాన్ (ఫారెస్టర్) శ్రీనివాసులు (గార్డు) సుబ్బయ్య (వాచర్) వీరికి సహాయంగా పోలీసు చేస్తున్నారు.

ప్రాజెక్టులో పనిచేసే ప్రతికార్మికునికి అండే - ఎస్. ఇ మొదలు సామాన్య కార్మికుని వరకు నిత్యజీవితావసర వస్తువుల్లో వంట చెరకు క్రింద వాడేదిబొగ్గులు. బొగ్గులు కాల్చి అమ్మి జీవించేవారు కొంత మంది యిచట ఉన్నారు. వారినుండి ప్రతి నెలా మొగవాడు రు. 30 చొప్పున ఆడమనిషి రు. 25 చొప్పున నెలకు ఒకసారి రెగ్యులర్‌గా ఫారెస్టు వారికి చెల్లించాలి.

ఈ ప్రాజెక్టులో మేదరివాళ్ళు గణనీయమైన సంఖ్యలోనే ఉన్నారు. వీరందరికి ఈ ఉద్యోగులే పెనుభూతాలు. అలా [illegible] కొని తెచ్చుకొని, చీల్చి తడకలు అమ్ముకొని జీవిస్తారు. అయినప్పటికీ నెలకు ఐదు రూపాయల చొప్పున లంచం చెల్లించవల్సిందే. ఈ విధంగా వీరు నిర్ణయించిన రేటు ప్రకారం లంచాలు ఎవరైతే చెల్లించరో వారందరిపైన కేసులుపెట్టి కోర్టులచుట్టూ తిప్పటమే గాక [illegible] కార్మికనాయకుల పైనకూడా అక్రమమైన కేసులు బనాయించి కోర్టులచుట్టూ తిప్పుచున్నారు.

ప్రాజెక్టు అధికారుల వాగ్దానం మేరకు పని నిలుపుదల సమ్మె వాయిదా

ప్రాజెక్టు కార్మికులు ఈ నెల 3 వ తేదీన చేయ తలపెట్టిన "టూల్ డౌన్ సమ్మె" ను నిలుపుదల ప్రాజెక్టు అధికారుల వాగ్దానం వల్ల వాయిదావేసుకుని కార్మికులు నిర్ణయించారు.

చాలాకాలంనుండి కార్మికులుతమకనీసకోర్కెలను పై అధికారులకు ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్ నాయకుల ద్వారా రాయబారాలు జరుపుతున్ననూ, ప్రాజెక్టు అధికారులు కనీస కోర్కెలను కూడా నెరవేర్చకుండా కాలహరణం చేస్తున్నందువల్ల, విసిగి వేసారిన కార్మికులు ఈ నెల 3 వ తేదీన 'టూల్ డౌన్' సమ్మె చేయటకు నిర్ణయించి ఆయా డివిజన్ల కార్మికులు వారి డివిజన్ నాయకులద్వారా అధికారులకు సమ్మె నోటీసులు పంపించారు.

వెంటనేయూనియన్‌నాయకులు శ్రీయుతులు డి. వి. ఎస్. యన్. రాజు, భాస్కర్‌పిళ్ళై, కరుణాకర్, వై. వరదయ్య, మరియు డిప్లమో హోల్డర్ల అసోసియేషన్ నాయకులు శ్రీ నాగేశ్వరరావు ఆయా డివిజన్ల కార్మిక నాయకులతో చర్చించి చేసిన హెచ్చరికపై అధికారులు సమావేశమై, చర్చించుకొని వారి పరిధులలోని కోర్కెలను వారం పది రోజులలో నెరవేర్చుతామనీ, వారి పరిధికి పైబడిన కోర్కెలను, వారి పై అధికారుల ద్వారా పరిష్కరించుకొనుట మంచిదనీ వారు తగిన విధంగా, పై అధికారులకు సిఫార్సు చేస్తామనీ, వాగ్దానం చేసి, ప్రస్తుతం సమ్మె చేయవద్దని కోరారు.

అధికారులు వెంటనే కార్మికుల న్యాయమయిన కోర్కెలను వారి వాగ్దానం ప్రకారం వెంటనే అమలుపరచి, భవిష్యత్తులో కూడా కార్మికుల కోర్కెలను సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలని, అధికారులకు, కార్మికులకు మధ్య సంబంధాలు మెరుగుపరచాలనీ ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ యం. కరుణాకరన్ ఒక ప్రకటనలో కోరారు.

పందిళ్ళపల్లి చేనేత సహకారసంఘ పాలకవర్గ ఎన్నికలు

పందిళ్ళపల్లి, నవంబరు 12

గుంటూరు జిల్లా, పందిళ్ళపల్లి శివాజీ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘ నూతన పాలకవర్గ ఎన్నికలు అక్టోబరు 27 న జరిగాయి.

అధ్యక్షునిగా శ్రీ దంతం కోట సుబ్బారావు, ఉపాధ్యక్షునిగా శ్రీ పేరక వెంకట సుబ్బారావు, డైరెక్టర్లుగా శ్రీయుతులు కడెం సుబ్బారావు, జండ్ల నాగేశ్వరరావు, వృధివి సుబ్బారావు, వెంకట సుబ్బయ్య ఎన్నికయ్యారు.

తెనాలిలో 'ఇదే నిజం!!' నాటిక ప్రదర్శన

తెనాలి, నవంబరు 12

తెనాలి, ఆర్. టి. సి. డిపో మేనేజరు శ్రీ ఎ. రాఘవ, బి. ఇ. కృష్ణాజిల్లా జోన్ ట్రాన్స్‌పోర్టు డివిజనల్ కంట్రోలర్‌గా ప్రమోషనుపై బదిలీ అయిన సందర్భంగా డిపో సిబ్బంది తేనీటివిందు చేశారు. సాయంత్రం 7 గంటలకు ఆర్. టి. సి. డ్రమెటిక్ అసోసియేషన్ వారు శ్రీ పేరిడి రచించిన 'ఇదే నిజం' నాటిక ప్రదర్శించారు.

విశాలాంధ్ర

1969 నవంబరు 14 శుక్రవారం

కాంగ్రెసులో చీలిక - ప్రజాతంత్రశక్తుల బాధ్యత

జాతీయోద్యమంలోనూ, కాంగ్రెసులోనూ అతివాద భావాలను వ్యాప్తిచేయటంలో ప్రముఖపాత్ర నిర్వహించిన పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం నేడే. కరుడుగట్టిన అభివృద్ధి నిరోధక ముఠాకూ, వారిని వ్యతిరేకించే ప్రధానివర్గానికీ మధ్య ఘర్షణ ఫలితంగా కాంగ్రెసు రెండుగా చీలిపోవటమూ ఈనాడే జరుగుతోంది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వంనుంచి బహిష్కరిస్తూ సిండికేట్ ముఠాతీర్మానంచేసింది

ఈ తీర్మానం నియమావళి రీత్యాగాని, రాజకీయంగాగాని చెల్లదంటూ అత్యధిక సంఖ్యాకులైన ముఖ్యమంత్రులూ, కేంద్ర మంత్రులూ, సీనియర్ కాంగ్రెసు నాయకులూ సమావేశమై ప్రకటించారు.

ఇది పిరికితనంతో గూడిన చర్యనీ. నిరంకుశమూ నియమావళికి విరుద్ధమూ అనీ 167 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు సంయుక్త ప్రకటన చేశారు.

కాంగ్రెసు పార్లమెంటు పార్టీకి నూతన నాయకుని ఎన్నుకోవలసిందిగా సిండికేట్ ముఠా కార్యవర్గ సభ్యుల ఆదేశం.

ఈ ఆదేశానికి ఏపాటి విలువ వుంటుందో అర్థం చేసుకోలేని మూర్ఖత్వానికిది నిదర్శనమేగాని వీరి ధీరత్వాన్ని ప్రదర్శించదు.

అటు ఎ. ఐ. సి. సి. లోనూ, ఇటు పార్లమెంటరీ పార్టీలోనూ మైనారిటీలో వుండి, ఎక్కువ రాష్ట్రాలచే ఈసడింపుకులోనైన ఈ ముఠా తీర్మానంవల్ల ఒకే ఒక ఫలితం వుండబోతోంది. ఇక ముందు సిండికేట్‌ముఠా ప్రభుత్వానికిప్రతిపక్షంగాపార్లమెంటులో వ్యవహరించవలసిన స్థితి తప్ప వేరే దారి లేదు.

తానేమీ ఎరగనట్లు ఇంత కాలమూ శ్రీ నిజలింగప్ప ఎంత బుకాయించినా నేటి నుండి సిండికేట్ ముఠా జనసంఘం, స్వతంత్రపార్టీలతో కట్టగట్టుకుని వ్యవహరిస్తారనేది మాత్రం వాస్తవం. ఇది ఒక మితవాద అభివృద్ధి నిరోధక కూటమిగా పరిణతి చెందబోతోంది.

వీరి శక్తిని తక్కువ అంచనా మాత్రం వేయరాదు. వీరి వెనుక ఆ పార్టీల్లో మిగిలే బలమేగాక, దేశంలోని గుత్తవర్గాలవారి ఆర్థిక అంగ బలం వీరిపక్షాన నిలబడి పనిచేస్తుంది.

ఈ దుష్టగ్రహాల బారినుండి దేశాన్ని సంరక్షించాలంటే అభ్యుదయ శక్తులు సమైక్యతతో వ్యవహరించగలిగితేనే సాధ్యమవుతుంది.

ఈ ప్రాథమిక లక్ష్యాన్ని మరిచి, వామపక్షశక్తుల్లో కొందరు పిల్లిమొగ్గలూ, గడసాములూ మొదలు పెట్టి పరోక్షంగా ఈ కూటమి కుట్రలకు తోడ్పడే పనిచేయకుండా జాగరూకులై వుండవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

సిండికేట్‌ను వ్యతిరేకిస్తున్న కాంగ్రెసువాదులు సైతం భవిష్యత్తును గురించి నిర్దిష్టమైన నిర్ణయాలకు రావలసిన సమయమిది.

ఈనెల 8 వ తేదీన కాంగ్రెసువాదుల నుద్దేశించి ప్రధాని వ్రాసిన లేఖలో ప్రజల చైతన్యం పరిపక్వస్థాయికి చేరుకుందనీ, కబుర్లతో కాలంగడుపుతూ జనాన్ని నమ్మించేరోజులు గతించాయనీ, ఈ యదార్థ విషయాన్ని అవగతం చేసుకోనందువల్లనే కాంగ్రెసుకు ఇంతకాలమూవున్న మంచీ, మర్యాదా హరించుకుపోయాయనీ హెచ్చరించటం జరిగింది. కాంగ్రెసు లక్ష్యాల విషయంలో ఏమాత్రం అరమరికల్తో మాట్లాడినా ఉన్నపలుకుబడి కాస్తా ఎగిరిపోతుందనే భయంకొద్దీ కాంగ్రెసులో ఒకవర్గం పైకి ముఖస్తుతిమాటలూ తియ్యని కబుర్లూ చెబుతూ ఆచరణలో మాత్రం వాటి అమలుకు అడ్డుతగులుతూనే వచ్చారని గూడా ఆమె చెప్పారు.

దేశస్వాతంత్ర్యపోరాటంలో ప్రముఖపాత్ర వహించి, జనసామాన్యంలో పేరు సంపాదించుకున్న కాంగ్రెసు సంస్థనూ, దాని పలుకుబడినీ, ప్రభుత్వ అధికారాన్నీ స్వాతంత్ర్యానంతరం ధనాఢ్యవర్గాలు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకున్నారు సంస్థ లక్ష్యాలనూ, దేశప్రయోజనాలనూ దూరంగా కొట్టారు.

ఈ ఇరవైయేళ్ళ పైచిలుకు తమ పరిపాలనా కాలంలో ఏనాడైనా అద్దంముందు పెట్టుకుని తమప్రవర్తనాసరళిని చూసుకుని వుంటే పరిస్థితి అర్థమైవుండేది. తీరా దేశం తీవ్రసంక్షోభంలోపడి తన్నుకాడుతున్న ఈనాటికి గాని ఈ వాస్తవం కనిపించలేదు

చెప్పే మాటలకూ చేసే పనులకూ సాపత్యంలేని విషయం ఈ నాటిదా ?

ఆంధ్రలో కాంగ్రెసు ప్రభుత్వం పడిపోయి మధ్యంతర ఎన్నికలు జరిగే సమయంలో ఆనాడు అవడిలో సోషలిస్టు లక్ష్యాన్ని ప్రకటించారు. ఆదాయాల మధ్య వ్యత్యాసాలు [illegible] మన్నారు. తీరా కమిషన్ను వేసి విచారిస్తే దరిద్రం ఒక ప్రక్కా సంపద మరొకప్రక్కా పోగు పడిందని తేలింది.

ఆహార పదార్థాల కొరత రోజు రోజుకూ హెచ్చి, అమెరికా చుట్టూ అక్షయ పాత్ర పుచ్చుకుని ప్రదక్షిణాలు చేసి వస్తూ వున్నప్పుడు భూసంస్కరణలు ఆ సంవత్సరాంతంలోగా అన్ని రా[illegible] పర్చాలని నాగపూర్ ఏ. ఐ. సి. సి. లో తీర్మానం [illegible] లేదు. ఇదిగో అదిగో [illegible] రాష్ట్రాల్లో [illegible] - [illegible] సభ్యులు [illegible] చేశారు.

[illegible] దొంగ [illegible] కాంగ్రెస్ [illegible] వ్యాప్తం [illegible] లో [illegible] టంలో [illegible] దాన్ని ఓడిం[illegible] కాంగ్రెసు పార్టీ విప్పు [illegible].

[illegible] అస్తులకు [illegible] తీర్మానం - [illegible] ఒక సభ్యుడు [illegible] ప్రవేశ పెడితే [illegible].

బ్యాంకుల [illegible] యిూ విధా న[illegible] స్తామంటూ [illegible] బ్యాంకు [illegible] మూడింటు [illegible] 650 మంది [illegible] గటం.

[illegible] పంచు [illegible] - పంజాబు మొ[illegible] రాష్ట్రాల్లో ప్రభుత్వ [illegible] పిలిచి పిల్ల [illegible].

[illegible] రంగా నిజ [illegible] యిస్తామంటూ [illegible] - ఎరువుల పరిశ్రమ [illegible] రంగాల్లో గు[illegible] లైసెన్సులు. [illegible] మొదలు పెడితే చాట[illegible].

రాష్ట్రాలలో జరిగిన తంతుకిక [illegible].

[illegible] పాపా [illegible] ఫలితంగా నే కాంగ్రెసు [illegible] ప్రారంభ [illegible] సార్వత్రిక ఎన్నికల్లో [illegible] రాష్ట్రాల్లో ప్రజల [illegible] గురికావటమేగాక నేటికి [illegible] కల్లోలంలో [illegible].

ఇ[illegible] తర్వాతనే కొం[illegible] కొంత వివేకంతో బ్యాంకుల జాతీయంలాంటి ఒక ముఖ్య చర్య ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తీసుకుంటే సిండికేట్ ముఠా చేస్తున్న గగ్గోలు చూస్తూనేవున్నాం. పైగా రాజ్యాంగాన్ని [illegible] పెట్టుకుని కోర్టుల పాలు [illegible].

భూ సంబంధాల్లో మార్పులు లేవాలన్నా, రాజభరణాలనురద్దు పరచాలన్నా రాజ్యాంగాన్నే అడ్డం పెట్టుకుని రచ్చకీడ్వాలని చూస్తున్నారు.

ఏ ప్రజాహిత చర్యతలపెట్టినా రాజ్యాంగం అడ్డంవస్తున్నదంటు- రాజ్యాంగాన్ని సవరించవలసిన అవశ్యకత బోధపడుతుంది. ఈ విషయాన్ని గూడా ప్రధాని లేఖలో పేర్కొనటం సమయోచితమనే భావిస్తున్నాం.

[illegible] విశ్వసనీ కలిగి [illegible] వాటిని అమలు [illegible] వుండాలనీ [illegible] ఆమె స్పష్టంచేశారు.

[illegible] సంబంధించిగాని, [illegible] నుంచి [illegible] చేసే పను [illegible] చెప్పే మాటలను [illegible] గుర్తుంచుకుని [illegible] లేఖలో చెప్పినమాటల [illegible] ఎంత గట్టిగా నిలబడితే [illegible] టంలో ఆమెకు [illegible].

[illegible] కాంగ్రెసు [illegible] గూడిన [illegible] బయటు [illegible] ప్రజా [illegible], సిండి [illegible] ఇవిర [illegible] గల [illegible] కాంగ్రెసులో [illegible].

టీచర్లకు ప్రభుత్వ వాగ్దాన భంగం: నవంబరు 12 సమ్మె పూర్వాపర చరిత్ర

ఆంధ్రప్రదేశ్‌లో గల ఉపాధ్యాయుల వేతన వ్యవస్థ - ప్రభుత్వం ఆమోదించిన సోపానబద్ధ వ్యవస్థకు ఎంతమాత్రం అనుగుణంగా లేదు. కనీసం ఉపాధ్యాయులు సంపాదించిన విద్యా యోగ్యతలను బట్టిగానీ, చేస్తున్న శ్రమను బట్టిగాని, వారి కుటుంబ అవసరాల ప్రాతిపదికపైగాని యేర్పాటుచేయబడ్డ వేతన వ్యవస్థ కానేకాదిది. అందువల్లే తమ వేతనాభివృద్ధికి ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి ఆందోళన సాగిస్తున్నారు.

1958 లో అప్పటి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులుగా పే కమిటీ రిపోర్టుద్వారా ఉపాధ్యాయుల వేతనాలు కొద్దిగా సవరించబడ్డాయి. కాని వేలాది ఉపాధ్యాయులలో యీ నామమాత్రపు పెంపువల అసంతృప్తిని, నిరాశనే కల్గించాయి.

ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా విలీనం కాకముందు వారికి ఆంధ్రప్రాంతపు టీచర్ల కంటె మెరుగైన వేతనాలు వుండేవి. మెట్రిక్ ట్రైన్‌డు, గ్రాడ్యుయేట్ ట్రైన్‌డు టీచర్లకు ఆంధ్రప్రాంతంలో వరుసగా 40-75, 75-140, స్కేలువుంటే, తెలంగాణాలో అదే టీచర్లకు 81-130, 130-250 స్కేలు వుండేవి. వాస్తవంగా తెలంగాణా టీచర్ల స్కేళ్లుకూడా అనాటి జీవనవ్యయానికి ఏమాత్రం అనుగుణంగా లేవు. ఆంధ్ర ప్రదేశ్‌లోని టీచర్ల వరకు గ్రేడును బట్టి సమాన స్కేళ్ళు వుండాలన్న పేరుచెప్పి పై రెండు గ్రేడులలో టీచర్లకు వరుసగా 45-120 మరియు 80-200 స్కేలును బ్రహ్మానందరెడ్డి పే కమిటీ సిఫార్సు చేసింది. ఇదివరకే తెలంగాణా టీచర్లకిస్తున్న వేతనాలను పెంచి ఆ పెంపుదలను ఆంధ్ర ప్రాంతంవారికి విస్తరింప చేయడంపోయి. సమానత్వం పేరుతో తెలంగాణా టీచర్లకు తీరని అన్యాయాన్ని కల్గించింది. ఈ పేకమిటి ఎట్టి శిక్షణాలేని మెట్రిక్ విద్యా యోగ్యతకల లోయర్ డివిజన్ గుమాస్తాకు 60-120 స్కేలును సిఫార్సు చేసింది. ఉపాధ్యాయులు, ఎన్. జి. వో. లు, తదితర ఉద్యోగులు యీ పేకమిటి సిఫార్సులకు వ్యతిరేకంగా 1959 ఫిబ్రవరి 27 వ తేదీన పని విరమణ ఉద్యమాన్ని సాగించి కొద్ది ఫలితాలను సాధించగలిగారు.

ఆంధ్రప్రభుత్వ అలసత్వ వైఖరి

1961 లో ప్రభుత్వం కరువుభత్యం విలీకరణ వేతనాలను అమలు పరచింది. వీనిని వేతనాల పెంపుదల క్రింద ఉపాధ్యాయులు గుర్తించడం లేదు. మద్రాసు ప్రభుత్వం మెట్రిక్ ట్రైన్‌డు, గ్రాడ్యుయేట్ ట్రైన్‌డు టీచర్లకు వరుసగా 80-140 రూపాయల స్కేలుతో ప్రారంభిస్తే, మన రాష్ట్ర ప్రభుత్వం 80 - మరియు - 130 స్కేలుతో పై టీచర్లకు ప్రారంభించింది. విద్యాబోధకులమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరించిన కరుణామయగాధ యిలా వుంది.

కాలేజీ, యూనివర్సిటీ అధ్యాపకుల వేతన పునర్నిర్ణయానికి సంబంధించి యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ సూత్రాల కొలబద్దతో ప్రతి ఐదు సంవత్సరాల కొకపర్యాయం - వేతనాలను సంస్కరిస్తున్నది. కానీ సెకండరీ, ఎలిమెంటరీ టీచర్లకు యిటి కమిషనేదీ నిర్మాణం చేయబడనందున 1963 నుండి వారి వేతనాల పెంపుదలకు ఆందోళన సాగిస్తూనే వుండవలసిన పరిస్థితులలోకి నెట్టబడ్డారు

1964లో కేంద్ర ప్రభుత్వం సుప్రసిద్ధ విద్యావేత్త డాక్టరు డి. యస్. కొఠారి అధ్యక్షతన జాతీయ విద్యా కమిషనును నియమించింది. ఈ కమీషను 1966 జూన్‌లో తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది.

ఉపాధ్యాయుల ప్రతిపత్తి అన్న ప్రకరణం క్రింద కమిషన్: యిలా చెప్పింది 'ఉపాధ్యాయులకు అందివ్వవలసిన ప్రతిఫలం-తగినంత ప్రమాణంలో ముఖ్యంగా [illegible] దశ నుండి ప్రారంభించాలి. ఇది అత్యంత తీవ్రమైన ప్రాధాన్యత గల విషయంగా గుర్తించాలి.

శ్రీ పి. శ్రీరామమూర్తి
కన్వీనర్ యునైటెడ్ యాక్షన్ కమిటీ

ఉపాధ్యాయుల వేతనాల పెంపుదల ఆర్థిక పరిస్థితుల క్రింద దర్శిస్తూ కమిషన్ యిలా చెప్పింది: ఉపాధ్యాయుల వేతనాలను తగిన స్థాయికి హెచ్చించకుండా - విద్యాప్రమాణాల్ని పెంచటం గాని, విద్యారంగ భవిష్యత్తును, తద్వారా దేశ భవిష్యత్తును పటిష్టం చేసుకోవడము గాని అసాధ్యమౌతుంది. అంతేగాదు, దీనివల్ల కలిగే పరిణామాలకు మరింత మూల్యాన్ని చెల్లించవలసి రావచ్చు. అందువల్ల మనం మన ఉపాధ్యాయుల వేతనాభివృద్ధికి తగిన ఆర్థికవనరులను తప్పక కనుగొని తీరాలి. కనుగొనగలం కూడా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ కొఠారి కమిషన్ రిపోర్టుపై చర్చించుటకు 1966 డిసెంబరులో ఒక సెమినారును నిర్వహించింది. ఈ సెమినార్‌లో వైస్ చాన్సలర్లు, విద్యావేత్తలు, పార్లమెంటు సభ్యులు, ఉభయ శాసనసభా సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. యితర విషయాలతోపాటు కమిషన్ సిఫార్సు చేసిన ఉపాధ్యాయుల ప్రతిపత్తికి సంబంధించిన అంశాలను కూడా చర్చించి ఉపాధ్యాయుల వేతనాలను పెంచుటకు ఏకగ్రీవంగా తీర్మానించి ప్రభుత్వ ఆమోదానికి పంపింది. ప్రక్క యివ్వబడిన పట్టికలో కొఠారి కమిషన్ సూచించిన స్కేళ్ళు, సెమినార్ ఆమోదించిన స్కేళ్ళు వివరించబడ్డాయి.

ప్రాథమిక పాఠశాలల హెడ్మాస్టర్ల డ్యూటీ ఎలవెన్సును కనీసం 20 రూపాయలకు పెంచాలి.

సెమినారులో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హయ్యర్‌గ్రేడ్ టీచర్లకు 125-200 స్కేలు వుండాలని, ప్రక్కపట్టికలో పేర్కొనబడిన దామాషాగా (టీచర్లకు) అభివృద్ధికర స్కేళ్ళను రూపొందించాలని కోరుతూ ప్రతిపాదనలను ఈప్రభుత్వానికి యివ్వడం జరిగింది.

1966 డిసెంబరు నుండి రెండున్నర సంవత్సరాలకు పైగా సెమినారు స్కేళ్ళ అమలుకు ఉపాధ్యాయులు, మహజర్లు, డిప్యుటేషన్లు, రాయబారాలు వగైరా ద్వారా ఆందోళన చేస్తున్నారు. అక్టోబరు 4 న ధర్నాలు జరిపిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం టీచర్లకు వేతనాల పెంపుదలను ప్రకటించలేదు

హైకోర్టు జడ్జి శ్రీ యస్. డి. కృష్ణారావు గారి అధ్యక్షతను నియమించబడిన ఏకసభ్య పే కమిషన్ యొక్క ప్రయోజనాలపై అభిప్రాయ భేదాలున్నా యీ కమిషన్‌కూడా రాష్ట్రప్రభుత్వం కొఠారి కమీషను సిఫార్సుల సమయ అనువుటపై తుది నిర్ణయం చేసే లోగా తాత్కాలికంగా కొన్ని స్కేళ్ళను టీచర్లకుసిఫార్సు చేస్తున్నామనిచెప్పుకొన్నది.

వేతనాల పెంపకంలో తాత్సారం

ఈ ఏకసభ్య పే కమిషన్‌పై సిఫార్సు పరిశీలనార్థం రాష్ట్రప్రభుత్వము నియమించిన ఆఫీసర్ల కమిటీ ప్రభుత్వోద్యోగుల వేతనాల పెంపుదలనుగురించి మాత్రమే ప్రభుత్వానికి నివేదిక పంపినారు. ఇది మరొక ఆఘాతం. ప్రభుత్వోద్యోగుల వేతనాలనుప్రకటిస్తూ జారీ చేయబడిన జి. వో. 173-13-6-69 లో కొఠారి కమీషను సిఫార్సులను దృష్టియందుంచుకొని టీచర్ల వేతనాలను పెంచే విషయం వేరే ప్రభుత్వ ఆలోచనలో వున్నదని పేర్కొనడం జరిగింది. కాని నాలుగు మాసములైనా ఉపాధ్యాయుల వేతనాలు పెంచలేదు.

పంజాబు, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రలలో ఉపాధ్యాయులకు కొఠారి కమీషను సిఫార్సులను అమలు జరిపి వేతనాలను పెంచడం జరిగింది. కేంద్రము సహాయము లేకుండానే యీ పెంపుదల సంభవము అయినది.

ముఖ్యమంత్రి వాగ్దానభంగం

అయిదవ ఆర్థిక కమిషను నివేదిక వచ్చేవరకు ఉపాధ్యాయులు ఓపిక పట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పియున్నారు. ఈ నివేదిక వచ్చింది 4 వ ఆర్థిక కమిషను నివేదికలో కంటె దీనివల్ల ఆంధ్రప్రదేశ్‌కు 105.28 కోట్ల రూపాయలుఅదనంగా యివ్వబడింది. 69 నవంబరు 1 నుండి ఆంధ్ర ప్రాంతంలో మద్య నిషేధాన్ని తొలగించడంవల్ల అదనపు రాబడికి వీలున్నది. అయినా జాతీయ అభివృద్ధి మండలిలో టీచర్ల వేతనాల పెంపుదల సమస్య చర్చింపబడిన తర్వాతనే వేతనాలు పెంచుటకై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వస్తుందన్న ముఖ్య మంత్రి ప్రకటనవల్ల తామిదివరకు చేసిన వాగ్దానాలను వారే భంగపరిచినట్లు కాలేదా?

ఇటీవల అక్టోబరు 22 వ తేదీన ఉపాధ్యాయుల పక్షాన మేము హైదరాబాద్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రికి, విద్యా, ఆర్థిక శాఖామాత్యులకు, విద్యాశాఖ డైరెక్టరుకు చివరి విజ్ఞప్తి చేశాం. వేతనాలను తక్షణమే పెంచి ఉపాధ్యాయులలోగల అసంతృప్తిని, అశాంతిని తొలగించమని కోరినాము. కాని నిర్దుష్టమైన జవాబు వారినుండి రాలేదు. ఉపాధ్యాయులు ఓపికపట్టాలన్న సానుభూతితో కూడిన హితవు మాత్రం వచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్లనే ఉపాధ్యాయులు సమ్మె చేయవలసి వచ్చింది.

గ్రేడు	కొఠారి కమిషను సిఫారసులు	సెమినార్ ఆమోదించిన స్కేళ్ళు
ఎ. మిడిల్ స్కూలు (హయ్యర్ గ్రేడ్)	— —	రు. 125
బి. మెట్రిక్ ట్రైన్డ్	రు. 125-5-150-250	రు. 150-250
సి. ట్రైన్డ్ గ్రాడ్యుయేట్	రు. 220-400	రు. 250-400
డి. పోస్టు గ్రాడ్యుయేట్	రు. 300-600	రు. 300-800
ఇ. హెడ్మాష్టర్లు	రు. 300-600 ...1	రు. 300-600
	400-800 ...2	రు. 400-800
	700-1100 ...3	రు. 700-1100

హెడ్మాష్టర్ల స్కేళ్ళ-ఆయాస్కూళ్ళ ప్రమాణాన్నిబట్టి-ప్రతిపత్తిని బట్టి నిర్ణయించబడును.

గమనిక :- యీ కొఠారిస్కేళ్లు - కరువుభత్యం విలీనీకరణ వేతనాలు.అదనపు డి.ఏ. యివ్వబడదు.

గమనిక:- సెమినార్ స్కేళ్లకు ఆ యా పే రేంజిని బట్టి అదనంగా కరువు భత్యం వుంటుంది.

యఫ్. సెలెక్షన్ గ్రేడ్	15 శాతం.	33⅓ శాతం.
జి. మినిమం నుండి మాగ్జిమం చేరే గడువు	20 సంవత్సరాలు.	15 సంవత్సరాలు.
హెచ్. అలవెన్సులు	— —	1. హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో సాద్దు సర్టిఫికెట్ హోల్డర్సుకుగల నెలకు 15 రూపాయల అలవెన్సును 50 రూపాయలకు పెంచాలి.

బెంగాల్ మార్కిస్టు పార్టీ విధానాల ఖండన

రాజమండ్రి జట్ల లేబర్ యూనియన్‌చే

రాజమండ్రి, నవంబరు 12

పశ్చిమ బెంగాల్లో తమ పార్టీ అధికారాన్ని సుస్థిరం చేసుకోడానికి మార్కిస్టు పార్టీ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను హత్య చేయడాన్ని స్థానిక జిల్లా లేబరు యూనియన్ తీవ్రంగా ఖండిస్తోంది.

కేరళలో నంబూద్రిపాద్ మంత్రివర్గం రాజీనామా యిచ్చిన తర్వాత, రాష్ట్రపతి పాలన ఏర్పడకుండా అచ్యుతమీనన్ నాయకత్వాన ప్రజాస్వామిక శక్తుల మద్దతుతో ఏర్పడినప్రభుత్వంతో సహకరించవలసిందిగా మార్కిస్టుపార్టీకి విజ్ఞప్తి చేస్తూ ఈ సమావేశం మరొక తీర్మానం చేసింది.

పై సమావేశం శ్రీ కొం పెంటయ్య అధ్యక్షతన నవంబరు 5 వ తేదీన జరిగింది. శ్రీ వరదా బ్రహ్మానందం సమావేశంలో పాల్గొన్నారు.

నాటక, నాటిక పోటీలు

ఏలూరులో

ఏలూరు, నవంబరు 12

ఏలూరు ప్రజానాట్యమండలి అండ్ ఇన్నర్ ప్రొడక్షన్స్ వారిచే 1970 జనవరి రెండవవారంలో జిల్లా స్థాయిలో నాటక, నాటికల పోటీలు నిర్వహించబడతాయి.

ఈ పోటీలలో పాల్గొనదలచిన నాటక సంస్థలు ఈ క్రింది చిరునామాకు వ్రాసి వివరాలు పొందవలసి వున్నది.

శ్రీ యడ్ల సన్యాసిరావు. 26 వ వార్డు, గాంధీనగరం. ఏలూరు-2.

రేట్‌పేయర్స్ సంఘ వార్షికసభ

విజయనగరం రేట్ పేయర్స్ అసోసియేషన్ 12 వ వార్షికసభ ఈనెల 4 న స్థానిక శాసనసభ్యులు శ్రీ వి. [illegible]రావు అధ్యక్షత జరిగింది.

[illegible] శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రారంభించారు.

టి. వి. ఎస్. చలపతిరావు ప్రభృతుల పై క్రిమినల్ కేసు

విజయవాడ, నవంబరు 13

స్థానిక ఎం. ఎల్. ఏ. నిషా బంద్ కమిటీ అధ్యక్షులు, డాక్టరు టి.వి.ఎస్. చలపతిరావు, నిషా బంద్ లోక కార్యక్షేత్ర అధ్యక్షులు శ్రీ సూరిపెద్ది కృష్ణమూర్తి, శ్రీ రాచూరి చంద్రశేఖరశాస్త్రితో కలిసి ప్రభుత్వధనం అపహరించినట్లు దాఖలుచేయబడిన పిటీషన్ల దృష్ట్యా, శ్రీ సూరిపెద్ది కృష్ణమూర్తిపై విజయవాడ 3 వ అడిషనల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో చార్జిదాఖలు చేయబడింది పోలీసు రిపోర్టు దృష్ట్యా నవంబరు 25 వ తేదీకి కేసు వాయిదా వేయబడింది.

సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం, నవంబరు 12

సామర్లకోట పురపాలక సంఘ సర్వ సభ్య సమావేశం మున్సిపల్ కౌన్సిల్, ఛైర్మన్ శ్రీ పుండపల్లి నారాయణమూర్తి అధ్యక్షతన ఇటీవల జరిగింది.

మున్సిపల్ సెక్రటరీ ప్రవేశపెటిన ఎజెండా అంశాలను చర్చల అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఛైర్మన్ శ్రీ నారాయణమూర్తి ప్రసంగిస్తూ, వార్డులలో మున్సిపాలిటీ చేయనున్న మరమ్మత్తులకు ఆయా వార్డు కౌన్సిలర్లు హాజరై ఆయా పనులు సక్రమంగా జరిగేటట్టు చూడాలని కోరారు. (వి. వి.)

గవరవరంలో నెహ్రూ బాలానంద సంఘ ఎన్నికలు

గోపాలపురం, నవంబరు 12

పశ్చిమ గోదావరిజిల్లా, గోపాలపురం సమితి ఏరియా గవరవరం అప్పర్ ప్రైమరీ స్కూలులో ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. జి. రామమోహనరావు అధ్యక్షతన నెహ్రూబాలానంద సంఘం ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ కె. ఎల్. నరసింహం, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. జగ్గారావు, కార్యదర్శిగా శ్రీ ఎం. నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ బి. వెంకాయమ్మ ఎన్నికయ్యారు.

తిరుపతి ఘాట్‌పై రెండెడ్ల బండ్లకు అవరోధం కల్పించరాదు

తిరుపతి, నవంబరు 12

తిరుపతి ఘాట్‌రోడ్‌పైన రెండెడ్లబళ్ల సరుకులు తీసుకుపోవడానికి తిరుపతి దేవస్థానం మేనేజిమెంట్ అవరోధం కల్పించరాదని హైకోర్టు తీర్పు యిచ్చింది.

ఘాట్ రోడ్ ప్రయివేటు [illegible] అవునో కాదో సివిల్ కోర్టులో తేల్చుకోవలసిందిగా రెండెడ్ల బండ్ల సంఘం వారిని కోరింది.

ఘాట్ రోడ్డుపైన తిరుమల కొండకు రెండెడ్ల బండ్లు నడపరాదని దేవస్థానంచేసిన తీర్మానందృష్ట్యా, రెండెడ్ల బండ్ల సంఘం చేసిన దావాపై హైకోర్టు పై తీర్పుయిచ్చింది

నెల్లూరు వి. ఆర్. కాలేజి విద్యార్థుల సమ్మె

నెల్లూరు, నవంబరు 13

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో డిగ్రీ క్లాసు విద్యార్థులకు క్రొత్తగా ప్రవేశ పెట్టిన [illegible] పరీక్ష విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 11 నుండి స్థానిక వి. ఆర్. కాలేజీ విద్యార్థులు సమ్మె ప్రారంభించారు.

లాంగ్వేజి, గ్రూపులలో ఒక సబ్జక్టులో ఒక పేపరు తప్పితే, మిగతా పాసైన పేపర్లు కూడ వాటితోటి వ్రాయాలి. అందువల్ల ఏ పేపరు తప్పితే ఆ పేపరే వ్రాసేట్లు చేయాలని, పాసైన పేపర్లు మరల వ్రాయకుండా పాసైనట్లుగుర్తించాలనేది విద్యార్థుల కోర్కెలలో ప్రధానమైంది.

ఉదయం కాలేజిలో విద్యార్థులజనరల్‌బాడీ సమావేశం జరిగింది. కోర్కెలునెరవేరేవరకు సమ్మెచేయాలని తీర్మానం చేశారు. సమ్మెలో విద్యార్థులందరు పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో కార్యాచరణ సమితిని కూడా ఎన్నుకొనడం జరిగింది. జూనియర్ ఇంటర్‌మీడియేట్ విద్యార్థులకు వెంటనే పుస్తకాలు అందేటట్లు చేయాలని ఫీజులు తగ్గించాలని కూడా డిమాండు చేస్తున్నారు.

శ్రీ శ్రీ రచనలు

శ్రీ కె. వి. రమణారెడ్డి విజ్ఞప్తి

కావలి, నవంబరు 13

1970 జనవరి 2 న శ్రీ శ్రీ షష్టిపూర్తి. ఆ సందర్భంలో శ్రీ శ్రీ సాహిత్యాన్ని సమగ్రంగా ప్రకటిస్తున్నారు. 1947 తర్వాత కాలంలో వివిధ పత్రికలలో అచ్చుపడిన ఆయన రచనలు కొన్ని కావలసివున్నాయి. అ[illegible] దగ్గరవున్నా ఉన్న పక్షంలో దయతో కె. వి. రమణారెడ్డి, జవహర్ భారతి, కావలి (నెల్లూరుజిల్లా) చిరునామాకు పంపవలసిందిగా కోరుచున్నాను.

ఆ రచనలు ఇవి:

'అనసూయ' పత్రిక (1947-1952) లో అచ్చుపడినవి.

'ఆనందవాణి' ప్రత్యేక సంచికలో అచ్చుపడిన వి. యస్. ప్రిచెట్ అనువాద కథ, 'సవిత'లో వచ్చిన అనువాద కథ 'లబ్బుండ గుండె'.

1925 ప్రాంతంలో అచ్చుపడిన శ్రీ శ్రీ నవల - "పరిణయ రహస్యం"

ఈ రచనలను యిచ్చి తోడ్పడవలసిందని శ్రీ కె. వి. రమణారెడ్డి కోరుతున్నారు.

మక్తుం కుటుంబ సహాయ నిధికి రు. 1350 లు

ఖమ్మం ఆర్. టి. సి. కార్మికుల చే

ఖమ్మం, నవంబరు 13

ఖమ్మం ఆర్. టి. సి. డిపో కార్మికులు మక్తుం కుటుంబ సహాయార్థం 1350 రూపాయలు వసూలు చేసి ప్రదేశ్ ఆర్. టి. సి. యూనియన్‌కు పంపారు.

వరంగల్ డిపోనుంచి రు. 1300 లు

వరంగల్ ఆర్. టి. సి. డిపో కార్మికులు మక్తుం కుటుంబ సహాయం క్రింద 1300 రూపాయలు వసూలుచేసి యూనియన్ కార్యదర్శి శ్రీ రాములుకు అందజేశారు. రెండువేలదాకా వసూలు చేయాలని కార్మికులు నిశ్చయించారు. (వి. వి.)

ఏలూరు, నవంబరు 13

ఏలూరు గాంధీనగరంలో నవంబరు 2 వ తేదీన గౌతమబుద్ధ యువజన సంఘానికి శ్రీ లచ్చిరెడ్డి దుర్గారావు ప్రారంభోత్సవం చేశారు.

పరిచయం

శ్రీ అచ్యుతమీనన్

కేరళ మార్కిస్టు పార్టీ నాయకుల అగ్రపార్టీ దురహంకారంతో కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వం అమలు పర్చవలసిన కనీస కార్యక్రమాన్ని మరచిపోయి తమ పార్టీ రాజకీయాలను నిరంకుశంగా ఐక్య సంఘటన ప్రభుత్వంపై రుద్దటానికి పూనుకోవడంవల్ల ఆ పార్టీ నాయకుడైన శ్రీ నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిగానున్న కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వంనుండి మార్క్సిస్టేతర రాజకీయ పార్టీలవారు విధిగా నిష్క్రమించవలసి వచ్చింది. ఇది జరిగిన తరువాత శ్రీ నంబూద్రిపాద్‌గారే ఐక్యసంఘటన ప్రభుత్వానికి స్వయంగా అంత్యక్రియలు జరిపి, కేరళ రాజకీయరంగంలో గందరగోళాన్ని సృష్టించారు.

కేరళ రాష్ట్రంలో అధ్యక్షపాలనను నివారించి, ఐక్యసంఘటన కార్యక్రమాన్ని అమలుపర్చడానికి వీలుగా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన, మార్క్సిస్టేతర రాజకీయపార్టీలు తిరిగి ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని ఏర్పరచాయి. ఈ నూతన ప్రభుత్వ ముఖ్యమంత్రిగా కేరళ రాజకీయరంగంలో అత్యంత గౌరవనీయమైన రాజకీయవేత్తగా కొనియాడే కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ అచ్యుతమీనన్ ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ మీనన్ వరకలి: ఉన్నత విద్యావేత్త, [illegible] మళయాళ భాషలో ప్రముఖ రచయిత కూడాను; ముఖ్యమంత్రి పదవిని నిర్వహించగల యోగ్యత, సామర్థ్యం ఆయనకు పూర్తిగా వున్నాయి.

శ్రీ అచ్యుతమీనన్ కేరళ రాష్ట్రంలో త్రిచూర్ పట్టణంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర విద్య నభ్యసించి, న్యాయశాస్త్రంలో పట్టాతోపాటు, తెలివైన విద్యార్థిగా స్వర్ణపతకం కూడా పొందారు.

శ్రీ మీనన్ రాజకీయ రంగంలో ప్రవేశించి మొదట కొచ్చిన్ సంస్థానంలోని కాంగ్రెసులోను తరువాత ప్రజామండలంలోను ప్రముఖపాత్ర వహించారు. కొచ్చిన్ సంస్థానంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం జరిగిన వెంటనే ఆయన పార్టీ కార్యదర్శిగా ఎన్నికోబడ్డారు, ఆ తరువాత పెక్కు సంవత్సరాలు కేరళ పార్టీ కార్యదర్శిగా పని చేశారు.

[illegible] 1964 లో భారత కమ్యూనిస్టుపార్టీ నుండి నిష్క్రమించిన తరువాత శ్రీ మీనన్ మాతృ సంస్థను అంటిపెట్టుకొని వుండి, కేరళ కమ్యూనిస్టుపార్టీని సంఘటింపచేయడానికి కృషిచేశారు. ప్రస్తుతం ఆయన పార్టీ కేంద్ర కార్యవర్గసభ్యులుగాను, కేరళపార్టీ కార్యవర్గసభ్యులుగాను రాజ్యసభ సభ్యులుగాను వున్నారు.

శ్రీ మీనన్ 1957 లో నంబూద్రిపాద్ మంత్రివర్గంలో ద్వితీయస్థానాన్ని అలంకరించి, మొదట ఆర్థిక, వ్యవసాయ శాఖలను నిర్వహించారు; అటు తరువాత కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి అభివృద్ధి నిరోధక శక్తులు విముక్తి యుద్ధాన్ని తలపెట్టిన దశలో హోంశాఖ మంత్రిగా పనిచేసి ప్రథమశ్రేణికి చెందిన పరిపాలనా దక్షులుగా గణుతికెక్కారు.

విరామ సమయంలో శ్రీ మీనన్ పుస్తకాలు చదువుతుంటారు: విశ్వవిఖ్యాత, ఆంగ్ల గ్రంథకర్త హెచ్. జి. వెల్సు రాసిన ప్రపంచ చరిత్రను శ్రీ మీనన్ ఆంగ్లం నుండి మళయాళంలోకి అనువదించారు. ఆంగ్లభాషలో వ్యాసాలు రాయడంలో ఆయన అందెవేసిన చేయి. ప్రస్తుతం ఆరోగ్యం అంతబాగుగాలేని శ్రీమీనన్ విద్యార్థిదశలో మంచి ఫుట్‌బాల్ ప్లేయరుగా పేరు గడించారు. శ్రీ మీనన్ వయస్సు 56 సంవత్సరాలు. కేరళ రాజకీయ రంగం కల్లోలకడలివలె వున్నప్పటికీ సహనశీలి అయిన శ్రీ అచ్యుత్ మీనన్ నాయకత్వాన కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వం ముందుకు సాగిపోగలదని ఆశిద్దాం.

—దేవ్.

'ఇందిరాగాంధీపై చర్య చెల్లదు'

అత్యధిక సంఖ్యాక కాంగ్రెస్ నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 12

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తూ సిండికేట్ ముఠా తీసుకున్న చర్య కాంగ్రెస్ నియమావళి రీత్యాగాని, రాజకీయంగాగాని చెల్లదని నేటి సాయంత్రం ప్రధాని నివాస భవనంలో జరిగిన ఒక సమావేశం ప్రకటించింది.

ప్రధాని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అత్యధిక సంఖ్యాక కాంగ్రెస్ ముఖ్య మంత్రులు, కేంద్ర మంత్రులు, సీనియర్ కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడానికి ఢిల్లీలో ఈ నెల 22, 23 తేదీల్లో జరిగే చారిత్రాత్మక ఎ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొనవలసిందిగా ప్రతి ఒక్క ఎ. ఐ. సి. సి. సభ్యునికి ఈ సమావేశం ఆమోదించిన నాలుగు పేజీల తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

ఈ సంక్షోభ సమయంలో కాంగ్రెసు సభ్యులకు ప్రత్యేక బాధ్యత ఉన్నది. మనం కొద్దిమంది వ్యక్తుల ముఠాకు లొంగడమా లేక సంస్థలోని ప్రజాస్వామిక వ్యతిరేక, ఫాసిస్టు పద్ధతులను రూపుమాపడమా అన్నది ప్రధానమైనదని ఆ తీర్మానంలో తెలిపారు.

సిండికేట్ ముఠా కాంగ్రెస్ కార్యవర్గం ప్రధానిని బహిష్కరించడానికి చేసిన నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ శ్రీ నిజలింగప్ప తీసుకున్నచర్య చట్టవిరుద్ధమూ, అది చెల్లనేరదు అని మేము స్పష్టంగా చెప్పదలచుకున్నాం. కాంగ్రెసు సంస్థలో సభ్యురాలుగానూ, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగాను ప్రధాని కొనసాగుతారు అని తెలిపారు.

కాంగ్రెసునుంచి శ్రీమతి ఇందిరాగాంధీని బహిష్కరిస్తూ తీసుకున్న చర్య తీవ్రమైన రాజకీయ, రాజ్యాంగ పరిణామాలతో కూడిన వినాశకరమైనదని ఆ తీర్మానం హెచ్చరించింది.

పార్లమెంటరీపార్టీ అవిశ్వాసాన్ని వ్యక్తం చేయనంత వరకు శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకురాలిగా కొనసాగుతారు.

పార్లమెంటులో బలమున్నంతవరకు ఆమె ప్రధానిగా వ్యవహరించుతారు. కాంగ్రెసు సంస్థ ఆదేశం లేకుండా ప్రధానిని దించివేసే దృష్టితో కొద్దిమంది వ్యక్తుల ముఠా ఈచర్య తీసుకొనడానికి సాహసం చేయటం భారత దేశ ప్రజాస్వామ్యచరిత్రలో నేడు దుర్దిన మవుతుంది అని ఆ తీర్మానం పేర్కొన్నది.

కాంగ్రెసు సంస్థ లోపల ప్రజాస్వామ్యం, క్రమశిక్షణ ఒక పరిహాస స్థితికి దిగజారింది.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు సంస్థను బల పరిచే అనేక దురదృష్ట పరిణామాలకు దారి తీసేటట్లు కొద్దిమంది వ్యక్తులు ఇలాంటి వైఖరిని అవలంబించారనేది వాస్తవం.

ఈ సమావేశం ఆమోదించిన తీర్మాన పూర్తి పాఠమిలా ఉన్నది.

"భారత జాతీయ కాంగ్రెసు తన దీర్ఘ కాల చరిత్రలో నేడు తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రధానిని కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తూ శ్రీ నిజలింగప్ప, కొందరు కార్యవర్గ సభ్యులు అసాధారణమైన, అపూర్వమైన చర్య తీసుకున్నారు. ఈతొలగింపు ఫలితంగా పార్లమెంటులో కాంగ్రెసు పార్టీ నాయకురాలిగా పదవిని ఆమె కోల్పోతారు అని శ్రీనిజలింగప్ప ప్రభృతులు ప్రకటించారు. కాంగ్రెసు సంస్థ, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నిబంధనలు, నియమాల ప్రకారం ఈ చర్య చట్టవిరుద్ధంమాత్రమే గాక తీవ్రమైన రాజకీయ, రాజ్యాంగ పరిణామాలతో కూడిన వినాశకర యత్నం."

"రాజ్యాంగం, చట్టం ప్రకారం ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ కూడుకొని ఉన్నది. పార్లమెంటరీ పార్టీకి తన స్వంత నియమావళి, కార్యక్రమ నిబంధనలున్నాయి. పార్లమెంటరీ పార్టీ చే పార్టీనాయకులు ఎన్నిక కాబడతారు. పార్లమెంటు విశ్వాసం పొందిన అలాంటి నాయకులు ప్రధాని అవుతారు. పార్లమెంటరీపార్టీ అవిశ్వాసాన్ని వ్యక్తం చేయనంతవరకు శ్రీమతి ఇందిరాగాంధీ పార్టీ నాయకురాలుగా కొనసాగుతారు. పార్లమెంటులో మెజారిటీ ఉన్నంతకాలం ప్రధానిగావ్యవహరించుతారు. ప్రధానిని పదవినుంచి దించివేసే దృష్టితో కాంగ్రెసు సంస్థ ఆదేశం లేకుండా కొద్దిమంది వ్యక్తుల ముఠా ఈ సాహసానికి ఒడిగట్టడం భారత ప్రజాస్వామిక చరిత్రలో దుర్దినం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సాంప్రదాయాలన్నింటికీ యిది విరుద్ధం. 55 కోట్ల ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహిస్తున్న దేశ ప్రధానిని తొలగించడానికి ఈ పెద్దమనుష్యులకు రాజకీయంగా గాని చట్టబద్ధంగాని అధికారంలేదనేది మా అభిప్రాయం. కాంగ్రెస్ సంస్థ అంటే తామే అని చెప్పుకుంటూన్న కొద్దిమందితో కూడిన గుంపు కాంగ్రెసు సంస్థలోని ప్రజాస్వామ్యాన్ని, క్రమశిక్షణను హాస్యాస్పద స్థితికి తెచ్చారు. లేని పక్షంలో ఈ వినాశకరమైన చర్యకు అర్థంలేదు. వాస్తవంలో వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసును బలహీనపరచే అనేక దురదృష్ట పరిణామాలకు దారితీసే ఇదే రకమైననిరంకుశ వైఖరి కొద్దిమంది వ్యక్తులు అవలంబించారు.

వారు తమ విధానాలను మార్చుకొనటం, సంస్థలో ప్రజాస్వామిక పద్ధతులను నెలకొల్పడాన్ని అనుమతించడానికి బదులుగా విచ్చలవిడిగా అవలంబించిన పెత్తందారీ విధానం ప్రస్తుత సంక్షోభానికి దారితీసింది."

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సభ

"కాంగ్రెసు అధ్యక్షుని పదవీకాలం పూర్తియిన అనంతరం పదవిని కొనసాగించాలా లేదా అనే విషయాన్ని పరిశీలించడానికి 400 మందికి పైగా ఎ. ఐ. సి. సి. సభ్యులు ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని పిలిచారు. మెజారిటీ ఎ. ఐ. సి. సి. సభ్యుల సమంజసమైన డిమాండ్‌ను అంగీకరించడానికి బదులుగా రిక్విజిషన్‌పై సంతకం చేసిన సభ్యులను అన్ని విధాలుగా బెదిరించారు, అవమానించారు. మెజారిటీ ఎ. ఐ. సి. సి. సభ్యులకు స్వంత బుర్రలు లేవని ఒక రాజకీయ సంస్థ బాధ్యతాయుత నాయకులు ఇలాంటి వైఖరి అవలంబించారు. దాని పరిణామాలు ఎలా ఉంటాయో కొంచెం కూడా ఆలోచించకుండా కాంగ్రెసు సంస్థలో ఉన్నత అధికార కమిటీలోని ఎ. ఐ. సి. సి. సభ్యులపై పలుకుబడిని వినియోగించారని కాంగ్రెసు ముఖ్యమంత్రులపై, మంత్రులపై నిరాధారమైన ఆరోపణలు చేశారు.

ఇదే వాదాన్ని రుడికంటూ కొనసాగించినట్లయితే పార్టీలో తీసుకున్న ఏ నిర్ణయాన్ని అయినా పలుకుబడిని వినియోగించి చేసిన నిర్ణయంగానే చెప్పవచ్చు. క్రమశిక్షణా చర్య సాకుతో కాంగ్రెసు నిబంధనావళి ననుసరించి ఈ చర్య తీసుకొనడం దురదృష్టకరం. ప్రపంచంలో ఎక్కడా ఇంతకుముందెన్నడూ ఇలాంటిది జరగలేదు."

"రిక్విజిషనిస్టులు ప్రతిపాదించిన తీర్మానాన్ని కాంగ్రెసు అధ్యక్షునిపై అభిశంసనగా వ్యాఖ్యానించి, ఆ ప్రాతిపదిక పై దానిని త్రోసివేశారు. ఆ తీర్మానాన్ని అభిశంసన తీర్మానంగా వ్యక్తభావ్యం చేశారు. కాంగ్రెసు అధ్యక్షుల అలానే భావించినట్లయితే ఎ. ఐ. సి. సి సభ్యులలో తనకు విశ్వాసం ఉన్నదో లేదో తేల్చుకోవడానికి సమావేశాన్ని ఏర్పాటు చేయడం చాల అవసరం."

"ప్రజలను, కాంగ్రెస్ వాదులను గందరగోళ పరచడానికి ప్రధానిని కాంగ్రెసు నుంచి తొలగిస్తున్న తీర్మానంలోతప్పుదోవ పట్టించే అనేక అంశాలు చేర్చారు."

"శ్రీ నిజలింగప్ప, ఆయన సహచరులు తీసుకున్న చర్య చెల్లదు అని మేము స్పష్టీకరిస్తున్నాం."

"ప్రధాని యింకా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యురాలుగా కొనసాగుతున్నారు. నిబంధనలు, నియమాల ప్రాతిపదిక పైన మాత్రమేగాక, కాంగ్రెసు పార్టీలోని మెజారిటీ సభ్యులతోడ్పాటు, దేశ వ్యాప్తంగా అత్యధిక కాంగ్రెసువాదుల తోడ్పాటు ఆమెకు ఉన్న కారణంగా ఆమె పదవిలో కొనసాగుతారు. అన్నింటికన్న ప్రధానమైనది కోట్లాది దేశ ప్రజల ఆశయాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్నారు, ప్రజా నాయకురాలిగా ప్రజాస్వామిక ఎన్నికైన ఆమె పైన క్రమశిక్షణా చర్యను కొద్ది మంది వ్యక్తులు తీసుకొనడం అహంకార పూరితమైనది.

"ఈ సంక్షోభ సమయంలో కాంగ్రెసు వాదులకు ప్రత్యేక బాధ్యత ఉన్నది. మనం స్పష్టమైన ఆలోచనచేసి కొన్ని గట్టి నిర్ణయాలు తీసుకోవలసి ఉంది. పార్టీ వేదికను ఎదుర్కొనే ధైర్యం లేక సంస్థను కావనే వ్యక్తులు కొందరు ఉన్నారు. వారికి మనం లొంగడమా లేక సంస్థలోని ప్రజాస్వామిక, ఫాసిస్టు పద్ధతులను నిర్మూలించడమా అన్నది ప్రధానమైన సమస్య."

సిండికేట్ నిర్మూలనకై వామపక్ష పార్టీల విజ్ఞప్తి

కాంగ్రెస్ చీలికపై ప్రముఖుల వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నవంబరు 12

కాంగ్రెస్‌లో వచ్చిన చీలిక పట్ల కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీ యితర వామపక్ష పార్టీలు హర్షాన్ని వెలిబుచ్చుతూ సిండికేట్‌ను సమూలంగా నాశనం గావించేందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి మద్దతుగానిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.

మిగతా కొన్నికాంగ్రెసేతరపార్టీలు కూడా కాంగ్రెస్‌లో వచ్చిన పరిణామాలకు మరో విధంగా హర్షాన్ని ప్రకటిస్తూ తమ అభివృద్ధి నిరోధక వైఖరిని వ్యక్తం చేశాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానిని పార్టీ నుంచి తొలగించినందువల్ల ఏర్పడ్డపరిస్థితిని రాజ్యాంగపరంగా పరిశీలించాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని జనసంఘ్ యస్. యస్. పి. లు కోరాయి.

శ్రీ రాజశేఖర్

తొలుత భావించిన ప్రకారమే, మంది కొరకే కాంగ్రెస్‌లో పరిణామాలు వచ్చాయి. కాంగ్రెస్‌లో రాజకీయవిభజన చాలాకాలం క్రితం జరుగవలసింది. ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకొని యింకా ప్రగతిశీల విధానాలను చొరవతో ప్రధాని ప్రవేశపెడతారో? లేదో చూడవలసివుంది అని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితిప్రధాన కార్యదర్శి శ్రీ రాజశేఖర రెడ్డి వ్యాఖ్యానించారు.

శ్రీ బద్రివిశాల్‌పిట్టీ

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపక్ష పార్టీలన్నీ కాంగ్రెస్‌లో వచ్చిన పరిణామాలపట్లహర్షాన్ని ప్రకటించాయి.

కాంగ్రెస విచ్ఛిన్నమవటమే కాకుండా శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం కూలిపోవాలని రాష్ట్ర ఎస్.ఎస్.పి నాయకులు శ్రీ బద్రి విశాల్‌పిట్టీ అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీకి యిప్పుడు పరీక్ష సమయమనీ ఆమె విధానాలను, భవిష్యత్తు కార్యక్రమాలను ప్రకటించాలని పి. ఎస్. పి. నాయకులు శ్రీ రామచంద్రరావు అన్నారు.

ప్రధానికి తెలంగాణా ప్రజా మద్దతు వుంటుందని శ్రీ మదన్ మోహన్, కార్మిక నాయకులు శ్రీ అంజయ్య హామీ ఇచ్చారు.

కేరళ ముఖ్యమంత్రి

పచ్చి అభివృద్ధి నిరోధకులైన స్వతంత్ర పార్టీ, జనసంఘ్ కాంగ్రెసులోని సిండికేటుకు వ్యతిరేకంగా ప్రధాని జరుపుతున్న పోరాటం విజయవంతం కావాలని దేశంలోని ప్రజాస్వామ్యశక్తులన్నీ వాంఛిస్తాయని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ అన్నారు.

కేంద్రప్రభుత్వాన్ని హస్తగతం చేసుకునేందుకు పచ్చి అభివృద్ధినిరోధకులతో కలసి సిండికేటు కుట్ర జరిపిందనీ భారత ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా సిండికేట్ కుతంత్రాలను భగ్నం చేయవలసిన అవసరమున్నదని శ్రీ మీనన్ అన్నారు.

శ్రీ తివారి

కాంగ్రెస్ బలహీనపడటంవల్ల దేశం అభివృద్ధి చెందుతుందని యస్. యస్. పి. నాయకులు శ్రీ రామానంద తివారి హర్షాన్ని వెలిబుచ్చారు.

మహాత్ముని సూచన ప్రకారం కాంగ్రెసు సంస్థను రాజకీయ సంస్థగా వుంచకుండా రద్దుచేసి సాంఘిక సంక్షేమ సంస్థగా మార్చాలని శ్రీ నిజలింగప్పకు ఆయన సూచించారు.

కళ్యాణ సుందరమ్

ప్రధాని, సిండికేటుకుమధ్య జరుగుతున్న పోరాటంలో సిండికేట్ తన చేతుల్లో నుండి కాంగ్రెస్ సంస్థను కోల్పోతుందని మద్రాసు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కళ్యాణ సుందరమ్ వ్యాఖ్యానించారు.

శ్రీ కొండా లక్ష్మణ్

ప్రజాస్వామ్య, దేశ ప్రయోజనాల దృష్ట్యా కాంగ్రెసులోని అభ్యుదయులు, ప్రజలు ప్రధాని వెనుక వుంటారని తెలంగాణా పోటీకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ అన్నారు.

కాకాని వెంకటరత్నం

సిండికేట్ చర్య దేశము, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా తీసుకున్న చర్య కాదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కాకాని అన్నారు.

హెచ్.డి. మాలవీయ

సిండికేటు ప్రధానిపై తీసుకున్న చర్యను సమర్థిస్తూ శ్రీ నిజలింగప్పను తన చేతి ఆయుధంగా చేసుకున్న శ్రీ కామరాజ్ సర్వదా దూషించవలసినవాడని శ్రీ మాలవీయ అన్నారు.

ప్రధానికి త్రిపుర మద్దతు

"తలా తోకలేని" మొండెము మాత్రమే మిగిలిన కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయానికి బలంలేదు అని త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్. సింగ్ వివరించారు.

త్రిపుర యావత్తు ప్రధాని వెనుక వుంటుందని శ్రీ సింగ్ తెలిపారని ప్రధాని సన్నిహితులు వెల్లడించారు.

శ్రీ యాదవ్

నిర్వీర్యమైపోయిన కాంగ్రెసు కార్యవర్గం చేసిన నిర్ణయం చట్టవిరుద్ధమూ, పార్టీ నిబంధనావళికి వ్యతిరేకమేగాకుండా ప్రజాభిప్రాయాన్ని కించపరచడమేనని బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యాదవ్ అన్నారు.

శ్రీ గోరే

ఈ సమయంలో ప్రధాని ధైర్యాన్ని ప్రదర్శించి ప్రతిపక్షాల సాయంతో దేశంలోని ప్రజాస్వామ్య శక్తులను కూడగట్టాలని పి. ఎస్. పి. అధ్యక్షులు శ్రీ ఎన్. జి. గోరే అన్నారు.

శ్రీ బనారసి దాస్ గుప్తా

సిండికేటు ముఠా కార్యవర్గం నిర్ణయాన్ని లెక్క చేయకూడదని, సోషలిజం లక్ష్యాన్ని అమలుపర్చాలని హర్యానా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ బనారసిదాస్ వ్యాఖ్యానించారు.

హర్యానా శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ రావు. బీరేంద్రసింగ్ వ్యాఖ్యానిస్తూ ఎప్పుడో గతించిన కాంగ్రెసు నిన్న ఖననం చేయబడిందన్నారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్

కొంతమంది అధికార వ్యామోహాలు అవివేకంతో చారిత్రాత్మక కాంగ్రెసు సంస్థను ఈ దుస్థితికి తీసుకురావటం ఎవరికైనా విచారం కలుగజేస్తుంది.

అందులో గాంధీ శతజయంత్యుత్సవ సంవత్సరంలో యిటువంటిది జరగడం శోచనీయం అని శ్రీ వి. కె. కృష్ణమీనన్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో శ్రీమతి ఇందిరా గాంధీకి పూర్తి మెజారిటీ లభించగలదన్నారు.

శ్రీ ఖాడిల్కర్

కేంద్ర సప్లయిమంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ వ్యాఖ్యానిస్తూ, సిండికేటు నాయకులు చరిత్రలో పచ్చిస్వార్థపరులుగాను, ద్రోహులుగాను మిగిలిపోతారని విమర్శించారు.

శ్రీ కె. వి. రఘునాథరెడ్డి

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి వ్యాఖ్యానిస్తూ సిండికేటు కార్యవర్గం తీసుకున్న నిర్ణయం వారికి మాత్రమే కట్టుబడి వుంటుందని అందరికీ అన్వయించదని, సిండికేటు ముఠా అప్రజాస్వామ్యమైన నిర్ణయం చేసిందని, దీనితో వీరి అప్రతిష్ఠాకరమైన అంకం ముగిసిందని, ప్రధాని ఆధ్వర్యంలో నూతన నిజమైన చరిత్ర ప్రారంభమైందని అన్నారు. యథాతథస్థితి కొనసాగాలనే శక్తులకు, సోషలిజం, ప్రజాస్వామ్య ప్రగతిశీల శక్తులకు బహిరంగంగా నిజమైన యుద్ధం ప్రారంభమైంది.

పండిట్ నెహ్రూ 80 వ జయంతి నేడే

పెట్టుబడిదారీ విధానం - సోషలిజం

— నెహ్రూ

ఒక ఇంటర్వ్యూలో శ్రీ రామనారాయణచౌదరీ కీ॥ శే॥ జవహర్ లాల్ ను అడిగిన "పెట్టుబడిదారీ విధానం, సామ్యవాదం - ఈ రెండింటిలో ఏదో ఒకటి ఎన్నుకోవలసివస్తే మీరు ఏది ఎన్నుకుంటూరు?" అన్న ప్రశ్నకు శ్రీ నెహ్రూ యిచ్చిన సమాధానాన్ని శ్రీ నెహ్రూ జయంతి సందర్భంగా యిస్తున్నాం. — సం॥

"ఏ యుగంలో నైనా, ఏ దేశమైనా ఆ యుగ ప్రభావానికి లోనుగాక తప్పదు. ఆ దిశగా ప్రతిదేశం తన శక్తి స్తోమతులను అనుసరించి పురోగమిస్తుంది. సోషలిజం చెప్పే అనేక విషయాలు యీనాడు సర్వసాధారణాలైనాయి. ప్రపంచ ఆర్థిక చరిత్రలో పెట్టుబడిదారీ విధానం ఒక మైలురాయి. ప్రపంచపురోగమనానికి దాని కాలంలో అది విశేషంగా తోడ్పడింది. ఐతే దానికి నేడు కాలం తీరిపోయిందనే నా అభిప్రాయం. ప్రపంచం యిప్పుడు సోషలిజం వైపు పురోగమిస్తున్నది.

మనం సోషలిజం గురించి, కమ్యూనిజం గురించి ఊరకే కబుర్లు చెప్పుకున్నందువల్ల ఏమీ ప్రయోజనంలేదు.

మొత్తంమీద ప్రపంచం సోషలిజం దిశగానే పురోగమిస్తున్నది. మనం కూడా నడుస్తూ లేస్తూ ఏనాటికో ఒకనాటికి అక్కడికే దొర్లుకుపోతాం.

చిలకలూరిపేటలో కె హనుమంతరావు అకాలమృతి

కమ్యూనిస్టుపార్టీ సంతాపం

చిలకలూరిపేట, నవంబరు 12

గుంటూరుజిల్లా నర్సరావుపేట తాలూకా చిలకలూరిపేట పట్టణ కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ కంచర్ల హనుమంతరావు నిన్న మధ్యాహ్నం యిక్కడ లారీ ప్రమాదానికి గురై మృతి చెందారు.

బస్‌స్టాండు సమీపంలోని సినిమాహాలు ఎదురుగా మధ్యాహ్నం 12½ గంటలకు ఆయనను లారీ గుద్దగా మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు జనరల్ ఆస్పత్రికి తీసుకువెళ్ళే సరికి మృతిచెందారు.

ఆయనకు 5 గురు మగపిల్లలు, ఒక ఆడపిల్ల ఉన్నారు.

శ్రీహనుమంతరావు కుటుంబం మొత్తంగా దీర్ఘ కాలంగా పార్టీ కుటుంబం.

గత రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు 2 వేల మందితో అంతిమయాత్ర జరిగింది, యాత్ర అనంతరంజరిగిన సంతాప సభలో పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ మేకపోతుల పిచ్చయ్య, శ్రీ రావటోయిన పిచ్చయ్యలు ప్రసంగించారు.

ఆయన అకాల మృతికి చిలకలూరిపేట పట్టణ కమ్యూనిస్టు కమిటీ, గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం గాఢ సంతాపాన్ని వ్యక్తం చేశాయి.

విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ చిలకలూరిపేట పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శికి టెలిఫోనులో తన సంతాపాన్ని తెలియజేశారు.

శాసనమండలి సభ్యుని మరణం

హైదరాబాద్, నవంబరు 13

రాష్ట్ర శాసనమండలి సభ్యుడు శ్రీ అబిముద్దీన్ దీర్ఘకాల అస్వస్థత తరువాత నిన్న ఇక్కడ మృతి చెందారు. ఆయన వయస్సు 64

ఆయన కుటుంబానికి ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు హృదయపూర్వక సానుభూతి తెలిపారు.

బంగ్లా కాంగ్రెసు ఆధ్వర్యాన సామూహిక నిరాహార దీక్షలు

కలకత్తా, నవంబరు 12

శాంతి, భద్రతలను మెరుగు పర్చాలని కోరుతూ డిసెంబరు 1వ తేదీనుండి బంగ్లా కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగే సామూహిక నిరాహారదీక్షల ఆందోళన కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నాయకత్వం వహిస్తారు.

హింసాయుత చర్యలకు వ్యతిరేకంగా శాంతియుత ప్రతిఘటనోద్యమాన్ని ప్రారంభించాలని బంగ్లా కాంగ్రెసు గతంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సామూహిక నిరాహార దీక్షలు జరపాలని బంగ్లా కాంగ్రెసు రాష్ట్రీయ కమిటీ నేడు నిర్ణయించింది.

పార్టీ నిర్ణయాలను శ్రీసుశీల్‌ధారా పత్రికా విలేకరులకు వివరిస్తూ రాష్ట్రంలోని 65 ప్రదేశాలలో జరిగే నిరాహార దీక్షలలో 40 వేల మంది కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొంటారని అన్నారు. నవంబరు 27 వ తేదీలోపల శాంతి, భద్రతలు మెరుగుపడకపోతే ఈ నిరాహారదీక్షలు ప్రారంభమవుతాయని ఆయన తెలియ చేశారు.

అల్లరు జరగకుండా చూడవలసిందిగా అధికార్లకు

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

కలకత్తా, నవంబరు 12

ప్రస్తుత పంట నూర్పిడి సీజన్‌లో అల్లర్లు జరగకుండా చూడవలసిందిగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నేడు జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు అధికార్ల సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

రెవిన్యూ శాఖ విడుదల చేసిన సర్క్యులర్ దృష్ట్యా ఈ విషయంలో అందరి సహకారం అవసరమని శ్రీ ముఖర్జీ అన్నారు.

ఐక్య సంఘటన పార్టీలకు చెందిన మంత్రులు అందరూ సమావేశానికి హాజరయ్యారు.

కాంగ్రెసుతోపాటు అన్ని రాజకీయపార్టీల సమావేశాల్ని ఏర్పాటు చేయటంలో, జిల్లా మేజిస్ట్రేట్లు చొరవ తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు అన్నారు.

జోతేదార్ల వద్దనుండి కౌలుదారులు స్వాధీనం చేసుకుంటే తమ వాటా పంట జోతేదార్లకు లభించే విధంగా రక్షణ కల్పించాలని శ్రీ బాసు పేర్కొన్నారు. కొన్ని సందర్భాలకు అవసరమయితే రైతులు ఆయుధాలు తీసుకొనటాన్ని నిరోధించాలని ఆయన అన్నారు.

జోతేదార్లు అంటే, తమ కుటుంబానికి 25 ఎకరాలకన్న ఎక్కువ భూమియున్న వ్యక్తి అని శ్రీ హరేకృష్ణ కోనార్ అన్నారు.

శ్రీ జ్యోతిబాసు వ్యాఖ్య

కలకత్తా, నవంబరు 12

పశ్చిమ బెంగాల్ ప్రజల ధన, ప్రాణాలను కాపాడటంలో ఐక్య సంఘటన విఫలమైందన్న ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ అభిప్రాయంతో ఉప ముఖ్యమంత్రి శ్రీజ్యోతిబాసు ఏకీభవించలేదు.

బెంగాల్ పరిస్థితి గురించి శ్రీ అజయ్ ముఖర్జీఅంతటివారై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, ముఖ్యమంత్రి అంచనాతో తాను ఏకీభవించటం లేదన్నారు. ఆ విషయాన్ని అంగీకరించినట్లయితే తాను హోంమంత్రిగా వుండేవాణ్ణి కాదని చెప్పారు.

భారత పరిణామాలపై పాక్ ఊహాగానాలు

న్యూఢిల్లీ, నవంబరు 13

అధికార పార్టీలో చీలిక రావటందృష్ట్యా భారత పరిణామాలపై పాకిస్తాన్ రాజకీయ పరిశీలకులు మూడు రకాలుగా ఊహాగానాలు చేస్తున్నారు.

కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం పతనమవుతుంది. ఉదారవాదులతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడుతుందని, త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని ఊహాగానాలు చేస్తున్నారు.

ప్రధానిని తొలగించిన అనంతరం ఉత్పన్నమగు పరిణామాలను పాకిస్తాన్ రేడియో ఉర్దూ ప్రసారంలో నేడు సమీక్షించింది.

కాంగ్రెసు అగ్రనాయకుల మద్దతు ప్రధానికి లభించకపోతే ప్రధానికి పార్లమెంటులోని కమ్యూనిస్టులు, సోషలిస్టులు కొంత మంది స్వతంత్రపార్టీ సభ్యులు తమ మద్దతు ప్రకటించడానికి సిద్ధంగా వున్నారని పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానించింది.

శ్రీ పునాచా రాజీనామా చేసే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 12

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకత్వం నుండిప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని తొలగించాలని సిండికేట్ ముఠా కాంగ్రెసు కార్యవర్గం తీసుకున్న నిర్ణయం దృష్ట్యా ఉక్కు శాఖామంత్రి సి. ఎం. పునాచా రాజీనామా చేయటానికిఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయంలో సలహా పొందేందుకు శ్రీ పునాచా నేటి సాయంత్రం శ్రీ నిజలింగప్పను కలుసుకున్నారు.

మైసూరు రాష్ట్రానికి చెందిన మరోమంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు రాజీనామా చేసుకోరని తెలియవచ్చింది.

తమ రాష్ట్ర కాంగ్రెసు తీసుకున్న స్పష్టమైన నిర్ణయందృష్ట్యా [illegible] మంత్రివర్గంలో కొనసాగుతారా? అనే విషయం అనుమానంగా వుంది

రామ్‌సుభాగ్‌సింగ్‌కు ఎ. ఐ. సి. సి. లో పునరావాసం

కేంద్ర మంత్రివర్గంనుంచి తొలగించబడిన డాక్టరు రామ్‌సుభాగ్‌సింగ్‌కు శ్రీ నిజలింగప్ప ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి పదవినిచ్చారు.

శ్రీమతి గాంధీని బలపరుస్తూ రాజీనామా చేసిన డాక్టరు శంకర దయాళ్ శర్మ స్థానంలో శ్రీ సింగ్‌ను నియమించారు.

స్వతంత్ర పార్టీవే అవిశ్వాస తీర్మానం

పార్లమెంటులో ప్రతిపాదనకు ఆదేశం

బొంబాయి, నవంబరు 12

పార్లమెంటు సమావేశం ప్రారంభం కాగానే రాబట్ సమస్యపై శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వంపైన అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించటంగాని మరెవరైనా ప్రతిపాదిస్తే బలపరచటంగాని చేయాలని తన పార్లమెంటుసభ్యులను స్వతంత్రపార్టీ ఆదేశించింది.

రాబట్ సమావేశంలో భారత్‌కు జరిగిన పరాభవానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేననీ ఇది ఎవరో ఒకమంత్రి బాధ్యత కాదని పార్టీ కార్యవర్గం అభిప్రాయపడింది. కార్యవర్గసభ్యులు 28 మందిలో సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులతోసహా 17 మంది మాత్రమే హాజరైనారు.

కేంద్రంలో ఐక్యసంఘటన

"జాతీయ ప్రజాస్వామ్య" భావాలు గల ప్రతిపక్ష పార్టీలతో తమ పార్టీ కేంద్రంలో ఐక్యసంఘటనను ఏర్పాటు చేసే అవకాశం వున్నదని స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా నేడు యిక్కడ బహిరంగ సభలో అన్నారు.

ప్రధానికి ప్రజాస్వామిక శక్తుల మద్దతు

శ్రీ సుందరయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 12

సిండికేటు ముఠా కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయంపై మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య వ్యాఖ్యానిస్తూ, సిండికేటును, స్వతంత్రపార్టీ, జనసంఘ్‌లతో జరిపే కుట్రను నామరూపాలు లేకుండా అణగద్రొక్కడానికి ప్రధానికి మద్దతుగా ప్రజాస్వామ్యశక్తులు ప్రజలను సమీకరించాలన్నారు.

స్వదేశంలోను, విదేశంలోను గుత్త పెట్టుబడిదారుల్ని అణచివేసేందుకు ప్రధాని ఇందిరాగాంధి తక్షణమే చర్యలు తీసుకోవాలని, వ్యవసాయంలో సంస్కరణలు తీసుకురావాలని, రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని శ్రీ సుందరయ్య పేర్కొన్నారు.

శ్రీ ఎం. హెచ్. చౌదరి అనే ఒక ఎ. ఐ. సి. సి. సభ్యుడు వ్యాఖ్యానిస్తూ, సిండికేట్ ముఠా నిర్ణయం చట్టవిరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.

శ్రీ హరేకృష్ణమెహతాబ్

సిండికేట్, ఇందిరాగాంధివర్గం విడిపోవడం దేశానికి, కాంగ్రెసుకు ఎంతో మంచిదనిఒరిస్సా జనకాంగ్రెసు నాయకుడు శ్రీ హరేకృష్ణ మెహతాబ్ పేర్కొన్నారు.

ఢిల్లీలో 200 మంది విద్యార్థుల ప్రదర్శన

సిండికేట్ ముఠా నిర్ణయానికి నిరసన తెలియజేస్తూ న్యూఢిల్లీలో నిన్న 200 మంది విద్యార్థులు, కాంగ్రెసు కార్యకర్తలు ప్రధానికి తమ మద్దతు తెలియచేస్తూ ప్రధాని నివాస గృహానికి ప్రదర్శన జరిపారు.

వీరికి పార్లమెంటు సభ్యులు శ్రీ రణధీర్ సింగ్ నాయకత్వం వహించారు.

'శ్రీమతి ఇందిరాగాంధీ జాతికి నాయకురాలు' 'సిండికేటు ముర్దాబాద్' అని వీరు నినాదాలిచ్చారు

దారిలో భారీఎత్తున పోలీసు కాపలావున్న శ్రీనిజలింగప్ప ఇంటిముందుఆగి 'సిండికేట్ ముర్దాబాద్' 'నిజలింగప్ప డౌన్ డౌన్' అని నినాదాలు చేశారు.

100 మంది కమ్యూనిస్టు కార్యకర్తల ప్రదర్శన

ప్రధానిని తొలగిస్తూ సిండికేటు ముఠా చేసిన నిర్ణయాన్ని ఖండిస్తూ, పూనాలో కమ్యూనిస్టు పార్టీకిచెందిన 100 మంది కార్యకర్తలు 'సిండికేటు - ముర్దాబాద్' అంటూ నినాదాలుచేస్తూ గతరాత్రి ప్రదర్శనలు జరిపారు.

ప్రధాని రాజీనామా చేయాలని ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జిఫెర్నాండెజ్ అన్నారు.

శ్రీ మసాని వ్యాఖ్య

కాంగ్రెసులోని ఉభయ పక్షాలను, ఒకటి కాంగ్రెసు అని, మరొకటి కాంగ్రెసు మార్క్సిస్టు అని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసాని పేర్కొన్నారు. నిజలింగప్ప ముఠాను కాంగ్రెసు అని, శ్రీమతి ఇందిరా వర్గం కాంగ్రెసు మార్క్సిస్టు అని వర్ణించారు.

సిండికేట్ ముఠా ప్రధానిని తొలగించినందుకు మహాకోశల్ ప్రదేశ్ కాంగ్రెసు నిన్న తన విచారం వ్యక్తంచేసింది. ప్రగతి శీల విధానాలను అమలు జరగకుండా చూసేటానికితీసుకున్నచర్యఇదిఅనివ్యాఖ్యానించింది

కేరళ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శిగా శ్రీ నంబూద్రిపాద్

కొచ్చిన్, నవంబరు 13

మార్క్సిస్టుపార్టీ కేరళరాష్ట్ర కమిటీ తాత్కాలిక ప్రధానకార్యదర్శి పదవీ బాధ్యతలను మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు స్వీకరించారు.

రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రకమిటీ సమావేశం నిన్న ముగిసింది. శ్రీ ఎ. కె. గోపాలన్ ఆరోగ్యం క్షీణిస్తున్న దృష్ట్యా పూర్తిగా విశ్రాంతి తీసుకొనే నిమిత్తం ఆయనను ప్రధాన కార్యదర్శి పదవి బాధ్యతల నుండి తొలగిస్తూ పై మేరకు ఒక నిర్ణయం తీసుకున్నది.

రాష్ట్ర శాసనసభలో, వెలుపల మార్క్సిస్టు పార్టీ ప్రతిపక్షంగా వ్యవహరించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.

శ్రీ సి. బి. గుప్తా గరళ వైద్యం!

న్యూఢిల్లీ, నవంబరు 12

తుది ఘడియల్లోవున్న కాంగ్రెసుకు చివరిగా ప్రాణవాయువు ఎక్కించడానికి ఢిల్లీ పరిగెత్తుకు వచ్చిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా నేడు ఐక్యతా యత్నాలను ప్రారంభించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాలతో సహా అనేక మంది నాయకులతో శ్రీ సి. బి. గుప్తా సంభాషణలు జరపనున్నారు. శ్రీ గుప్తా, సుఖాడియాల మధ్య సమావేశం యు. పి. నివాస్ భవనంలో జరిగింది.

సమావేశానంతరం శ్రీ సి. బి. గుప్తా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాను చర్చించిన విషయాల్లో విశేషమేమీలేదన్నారు.

తొలుత శ్రీ సుఖాడియా ప్రధానిని కలుసుకొని సంభాషించారు.

ఐక్యతా చర్చల వైఫల్యానికి ప్రధాని వర్గీయులే కారణమట!

న్యూఢిల్లీ, నవంబరు 12

చివరి క్షణంలో ప్రధాన మంత్రి అనుచరులు తమ వైఖరిని మార్చుకోవటం వల్లనవే ఐక్యతా చర్చలు విఫలమయ్యాయని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప అన్నారు.

శ్రీ సి.బి. గుప్తా, శ్రీ హితేంద్రదేశాయ్‌లు సమర్పించిన నాలుగు అంశాల రాజీ ప్రతిపాదనలో యితర అంశాలతోపాటు దురభిప్రాయాలను తొలగించుకునేందుకు రెండు పక్షాల మధ్య చర్చలు జరగాలని వున్నదని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నిజలింగప్ప తెలియజేశారు. ఈ ప్రతిపాదనను సిండికేట్ కార్యవర్గం ఆమోదించి వుండేదని, అయితే ముందు షరతుగా అక్టోబరు 28 వ తేదీన ప్రధాన మంత్రి ఇచ్చిన చార్జిషీటును ఉపసంహరించుకోవాలని ప్రధాని వర్గీయులు కోరారని శ్రీ నిజలింగప్ప అన్నారు. ఈ సూచనను అంగీకరించేందుకు సిండికేటు కార్యవర్గం సిద్ధంగా లేదని అన్నారు.

ఏలూరులో ఉద్యోగుల ప్రదర్శన

ఏలూరు, నవంబరు 12

ఏలూరు పట్టణంలో ప్రభుత్వోద్యోగులు నేటి మధ్యాహ్నం విరామ సమయంలో తమ తమ కార్యాలయాల ఎదుట ప్రదర్శనలు జరిపారు.

సాయంత్రం ఉపాధ్యాయుల, ప్రభుత్వోద్యోగుల సంయుక్త సభ ఎన్. జి. ఓ. హోంలో జరిగింది. సభకు జిల్లాటీచర్సుగిల్డు అధ్యక్షులు శ్రీ డి. కామేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సభలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు, వివిధ సంఘాలకు చెందిన నాయకులు ప్రసంగించారు.

ఉపాధ్యాయుల, ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన తీర్మానాలను సభ ఆమోదించింది.

ఉపాధ్యాయులకు నాయకుల అభినందనలు

విజయవాడ, నవంబరు 13

ఒకరోజు సమ్మెను దిగ్విజయం గావించిన ఉపాధ్యాయులను ఉపాధ్యాయ సంఘాల కార్యకర్తలను అభినందిస్తూ శ్రీ వి. శ్రీరామమూర్తి (రాష్ట్ర కార్యాచరణ కమిటీ కన్వీనరు, ఎ. పి. టి. యు. కార్యదర్శి) శాసన మండలి సభ్యులు శ్రీ విజయరామరాజు (ఉపాధ్యాయ ఫెడరేషన్ లీడర్ (ప్రధానకార్యదర్శి)) ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్యలు ఒక ప్రకటన గావించారు.

రేడియో

శనివారం నవంబరు 15
శక 1891 ★ కార్తీక 24

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, ఉదయం, ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని. శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్: 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 పొలం పనులు; 7.00 తె. వా: 7.15 సంగీతశిక్షణ. దేశభక్తి గేయం: 7.30 పాలవెల్లి: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 డి. విజయలక్ష్మి; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు: 12.25 విరామ సంగీతము; 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 వాద్యబృందము: 1.30 ఆం వా: 1.40 పసిడి పంటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సా॥: 5.30 డి. విజయలక్ష్మి: 5.45 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 సంప్రదాయ సంగీతము; 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 కల్పలత: 7.00 తె. వా: 7.15 పంటసీమలు: 7.45 '[illegible]' - నాటిక: 8.00 రానున్న పరిణామాలు - వైద్యరంగములో - ప్రసంగం: 8.15 రేడియో న్యూస్ రీల్: 8.25 ప్రాదేశిక సుగమ సంగీత్: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 సమస్యా పూరణం: 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము; 11.00 ఆం. వా. 11.05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.35 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 వాద్యసంగీతం: 7.45 సంకీర్తనం: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 వి. రిలే: 9.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు; 12.25 విరామసంగీతం 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 వి. లక్ష్మి: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన. మీరు కోరిన పాటలు: 2.30 బాలానందం: 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు. 6.00 ఆం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.[illegible] ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ - కడపల మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 గ్రామసీమలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 చిత్రసీమ; 7.45 [illegible] - నాటిక; 8.00 వి. లక్ష్మి; 8.30 వాద్యసంగీతం; 8.45 హిం వా: (కడప - విశాఖపట్టణాలు మాత్రమే): 9.00 ఆం. వా: 9.15 సమస్యా పూరణం: 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11.00 ఆం. వా: 11.05 వాతావరణ సూచన. జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం. 6.40 ఆం. వా: 6.45 సుగంసంగీత్, 7.00 భక్తిసంగీత్: 7.30 సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రపట్ సే; 2.10 ఉ. వా: 2.20 కన్నడములో కార్యక్రమం; 2.45 మరాఠీ కార్యక్రమం; 3.10 సమాప్తి.

రాత్రి: 8.00 తె. ఎమ్. బేన్; 8.15 రేడియో న్యూసరీల్; 8.25 క. ఎమ్. బేన్; 8.45 హిం. వా: 9.00 చిత్రపట్ సే: 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 పాశ్చాత్య సంగీతం; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం. మంగళ ధ్వని; 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి; 7.30 టి. ఎస్. పర్లీకన్ - గాత్రం; 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 సమాప్తి.

211.3 (మీ 1420 కి. సై.)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 ఆం. వా: 1.40 వాద్యగోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 ఆం. వా: 6.05 మూసిల వెలుయిదిగళ్; 6.30 'రసమయి' సాహిత్య కార్యక్రమము; 7.00 తె. వా: 7.15 వాద్యసంగీతం: 7.30 చిత్ర గానం: 8.00 గీత మాలిక; 8.15 రేడియో న్యూస్ రీల్: 8.25 పామాలై: 8.45 హిం. వా: 9.00 ఆం.వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 పాశ్చాత్య సంగీతము; 11.00 ఆం. వా: 11.05 జన గణ మన - ప్రసార సమాప్తి.

తుఫాన్‌వలన విశాఖ జిల్లాలో రు. 6 కోట్ల నష్టం

ముగ్గురు మృతి

విశాఖపట్నం, నవంబరు 12

గత శుక్రవారంనాడు వచ్చిన తుఫాన్ వలన విశాఖజిల్లాలో దాదాపు రు. 6 కోట్ల మేరకు పంటలు దెబ్బతిన్నాయి. దాదాపు అన్ని తాలూకాలలో పంటకు విపరీతనష్టం సంభవించింది. జిల్లాలో అన్ని తాలూకాలలో కన్న [illegible] తాలూకాలో విపరీతంగా నష్టం సంభవించింది. తుఫాన్ వలన ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు యిద్దరు, అనకాపల్లిలో ఒక స్త్రీ మృతిచెందారు.

కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యులు శ్రీ కె. గోవిందరావు, రెవిన్యూ అధికారులతోకలసి అనకాపల్లి తాలూకాలో పర్యటించారు. ఈ తాలూకాలోని 115 గ్రామాలలో దాదాపు రు. 60 లక్షల విలువ చేసే చెరకు దాగా దెబ్బతిన్నదని అధికారవర్గాలు తెలియచేశాయి. 14 గ్రామాలలో వరి 40 గ్రామాలలో రాగి పంట దెబ్బతిన్నదని అధికారవర్గాలే ఒప్పుకున్నాయి.

కొలుకు తీసుకుని చెరకు వేసిన రైతులు విపరీత నష్టం సంభవించటంతో బ్రతుకు తెరువు కొంతకు గ్రామాలు వదిలిపోతున్నారని శ్రీ గోవిందరావు విశాలాంధ్ర విలేకరికి తెలియచేశారు. విపరీతంగా నష్టం జరిగినందువలన ప్రభుత్వం వెంటనే తగు సహాయాన్ని అందచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

డిమాండ్ల సాధనకు సమైక్య పోరాటం

హైద్రాబాద్ ఉపాధ్యాయుల సభలో పలువురు నాయకుల ఉద్ఘాటన

హైదరాబాద్, నవంబరు 13

కొఠారి కమిషన్ వేతన స్కేళ్ళను 1966 సెప్టెంబర్ సిఫార్సుల ప్రకారం అమలుపరచాలని డిమాండ్ చేస్తూ జంట నగరాలలోని స్కూళ్ళు, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు, యన్.జి.ఓ.లు అత్యధిక సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిన్న సాయంత్రం రాష్ట్ర సచివాలయంవద్ద పెద్ద బహిరంగసభ జరిగింది. సభకు ఉపాధ్యాయులు, యన్. జి. వో. లు కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సభలో వివిధ యూనియన్లకు సంఘాలకు చెందిన నాయకులు ప్రసంగించారు. ఉపాధ్యాయుల సమ్మెపట్ల వారు సానుభూతిని తెలియచేస్తూ, హృదయపూర్వకంగా బలపరచగలమని అన్నారు.

డిమాండ్ల సాధనకు అన్ని ట్రేడ్‌యూనియన్లు, సంఘాలు సమైక్యంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

సభకు తెలంగాణా ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల గిల్డ్ ప్రెసిడెంటు శ్రీ కె. వి. అయ్యర్ అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రెసిడెంటు శ్రీ [illegible] రామ్ సభలో ప్రసంగిస్తూ [illegible]. గుత్తపెట్టుబడిదారుల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు జరుపుతున్న పోరాటమని అన్నారు.

అన్ని ట్రేడ్‌యూనియన్లు, సంఘాలు కలసి ఒకరోజున ఐక్యకార్యాచరణకు పూనుకోవాలని ఆంధ్రప్రదేశ్ యన్. జి. ఓ. ల అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు అన్నారు.

శాసనమండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ వి. పి. రాఘవాచారి ప్రసంగిస్తూ కొఠారీ కమిషన్ వేతనస్కేళ్ళు పూర్తిగా సంతృప్తికరంగా లేకపోయినప్పటికి, ఉపాధ్యాయులు వాటిని అంగీకరించారని, వాటిని అమలు పరచాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల డిమాండ్ సమంజసము, న్యాయసమ్మతమైనదని అన్నారు.

ఉపాధ్యాయుల జీవనపరిస్థితులను మెరుగుపరచక పోయినట్లయితే విద్యావిధానంలో తీసుకరాదలచిన మార్పులకు అర్థంలేదన్నారు.

ఏ.పి.టి యు ని తరఫున శ్రీ కె. యల్. మహేంద్ర ప్రసంగిస్తూ ఐక్యకార్యాచరణ ద్వారా కార్మికులు, ఉద్యోగులు తమ డిమాండ్లను సాధించుకోగలరని చెప్పారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించే విధంగా చేయటానికి సమైక్య పోరాటాన్ని జయప్రదం చేయవలసిందిగా కార్మికులకు ఉపాధ్యాయులకు, యన్.జి.ఓ.లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

న్యాయమైన కనీస వేతనంకోసం ఆంధ్రప్రదేశ్‌లో నేడు ఉపాధ్యాయులేకాక వివిధ పరిశ్రమలకు చెందిన కార్మికులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. వారి వారి సమస్యలు ఎటువంటివైనా కనీసం వేతన స్కేళ్ళు, కరువుభత్యం చట్టంప్రకారం సాధారణ కరువుభత్యం చెల్లింపు మొదలగు సమస్యలపై ప్రభుత్వ ఉద్యోగులంతా సమైక్యంగా కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామబ్రహ్మం ప్రసంగిస్తూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేసినందుకు రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్‌ను అభినందించారు. ప్రదర్శనలలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించిన కార్మికులకుకూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు ప్రదర్శించిన సమైక్యత భవిష్యత్తులోకూడా కొనసాగగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

తెలంగాణా యన్. జి. ఓ. లు వారి నాయకులు సభకు హాజరుకాకపోవడం గమనార్హం.

కావలిలో

కావలిలో ఉపాధ్యాయులు, ఎన్.జి.ఓ. లు నాల్గవతరగతి ఉద్యోగులు, గ్రాము సేవకులు, వైద్య ఉద్యోగులు సంయుక్తంగా ప్రదర్శనలు జరిపారు. స్థానిక యన్. జి. ఓ. ల అధ్యక్షుడు శ్రీ బి. వి. నారాయణ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

స్థానిక శాసనసభ్యులు శ్రీ జి. సుబ్బనాయుడు, కావలి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అయ్యపరెడ్డి, తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి, పట్టణ మునిసిపాలిటీ కార్మికుల యూనియన్ అధ్యక్షులు, పట్టణ హోటల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు న్యాయవాది శ్రీ వి. వి. నరసింహానాయుడు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. రాధాకృష్ణమూర్తి, స్థానిక న్యాయవాది శ్రీ వి. రమణారెడ్డి, కావలి మునిసిపాలిటీ ఛైర్మన్ శ్రీ టి. రామస్వామి, మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ శివరామసుబ్బయ్య, స్థానిక ఉపాధ్యాయులు శ్రీ శేషాద్రి ఉపాధ్యాయుల డిమాండ్లను బలపరుస్తూ సభలో ప్రసంగించారు.

పశ్చిమగోదావరి, చిత్తూరు, అనంతపూర్, కడప, నెల్లూరు, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, కృష్ణా, కర్నూల్, గుంటూరు జిల్లాలలో 85 శాతం ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేశారని హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ కార్యాలయం విడుదలచేసిన పత్రికా ప్రకటనద్వారా తెలుస్తున్నది.

విజయవాడ - వాల్తేర్ సెక్షన్లో రైళ్ళ పునరుద్ధరణ

హైదరాబాద్, నవంబర్ 12

ఇటీవల సంభవించిన తుఫానువల్ల విజయవాడ-వాల్తేరు సెక్షన్లో రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగిన ఫలితంగా పూరి, వాల్తేరు, విజయవాడ-హైదరాబాద్‌ల మధ్య నడుస్తున్న నెం. 45, 46 పూరి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లు నేటినుండి పూర్తి ప్రయాణాన్ని కొనసాగిస్తాయని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

ఆంధ్ర యూనివర్శిటీ సైన్సు కాలేజీ విద్యార్థుల సమ్మె

విశాఖపట్నం, నవంబరు 12

ఆంధ్ర యూనివర్శిటీ సైన్సు కాలేజీ విద్యార్థులు నిన్నటినుండి సమ్మెను ప్రారంభించారు. ఇద్దరు విద్యార్థుల మరణవార్త తెలియచేసిన సందర్భంగా ప్రిన్సిపాల్ అనుసరించిన దుష్ప్రవర్తనకు నిరసనగా విద్యార్థులు ఈ సమ్మెను ప్రారంభించారు.

విద్యార్థి నాయకులు వత్తిడి చేయగా ప్రిన్సిపాల్ ఈ సంఘటనపట్ల విద్యార్థి నాయకులముందు విచారాన్ని వ్యక్తంచేశారు. ప్రిన్సిపాల్ ప్రకటనతో సంతృప్తి చెందిన ఇంజనీరింగ్, ఆర్ట్సుకాలేజి విద్యార్థులు క్లాసులకు హాజరవుతున్నారు. ప్రిన్సిపాల్ ప్రకటనతో సంతృప్తి చెందని సైన్సుకాలేజి విద్యార్థులు నిన్నటినుండి సమ్మె చేస్తున్నారు.

యూనివర్శిటీలో యం.యస్.సి. చదువుతున్న నలుగురు విద్యార్థులు "జ్యాలాజికల్ స్పెసిమన్" కొరకు సముద్రం వద్దకు పోగా యిద్దరు సముద్రంలో కొట్టుకొనిపోయారు. మరో యిద్దరిని దగ్గర వున్న ప్రజలు రక్షించారు.

నాల్గవ ప్రణాళికాంతానికి వాణిజ్య బ్యాంకుల డిపాజిట్లు రు. 10 వేల కోట్లు

న్యూఢిల్లీ, నవంబరు 11

నాల్గవ ప్రణాళికాంతానికి దేశంలోని వాణిజ్య బ్యాంకుల డిపాజిట్లు రు. 10 వేల కోట్లకు పెరుగుతాయి. ప్రస్తుతం మొత్తం వాణిజ్య బ్యాంకుల డిపాజిట్లు రు. 4.700 కోట్లు.



నేడే విడుదల!
ఉదయంఆటతో
విజయవాడ..శ్రీనివాసమహల్
వైజాగ్..శ్రీసరస్వతీ
గుంటూరు..శ్రీకృష్ణాపిక్చర్ ప్యాలెస్‌లో
వైజయంతిమాల..ధర్మేంద్ర
ప్రాణ్..హెలెన్..మెహమూద్..లు
మెహమూద్‌నటించిన
ఆర్.ఎస్.ప్రొడక్షన్స్
ప్యార్‌హిప్యార్
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం శంకర్‌జైకిషన్.. దర్శకత్వం బప్పీసోని
వెరైటీ రిలీజ్

"గుడ్డివారు కోరేది
మన దయాభిక్షకాదు.
సౌహార్ద్రం
సహకారం"
శ్రీమతి ఇందిరాగాంధీ.
నేడే చూడండి!
విమల, ఆంధ్ర, శ్రీనివాస, మోహన్ ఫిలిమ్స్, వైజాం. ఉషా ఫిలిమ్స్, మైసూరు, నవశక్తి మూవీస్
బి.యస్. రంగా సమర్పించు వికాస్ ప్రొడక్షన్స్
కన్నులపండుగ
రచన. దర్శకత్వం. అనిసెట్టి. ఛాయ. B.N. హరిదాస్.
సంగీతం. M.B. శ్రీనివాస్. వేలూరి కృష్ణమూర్తి.
స్టూడియో విక్రమ్.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : వేమూరిపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్టుప్రింటర్స్. విజయవాడ-1